మన
# ప్రజా అక్షర న్యూస్
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

TEL TEL - 20684




DIGITAL DAILY NEWS PAPER | 22 శనివారం,మార్చి 2025 సంపుటి:02 సంచిక :31 పేజీలు :08

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM , VIJAYAWADA, VISHAKAPATNAM, TIRUPATHI

తెలంగాణ పరువును ఢిల్లీ బజారులో పెట్టారు

మీరు..మీ కుటుంబం కలసి రాష్ట్ర పరువు తీసారు

### మండలిలో కవితకు సీతకు

## ఘాటు సమాధానం




2

### సిఎంతో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల

## భేటీ

అభివృద్ధి పను గురించి మాట్లామన్న హరీష్ రావు





మెడికల్ సీట్లు పెంచాలని కోరిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

2



## తెలంగాణలో వడగళ్ల వానలు

వాతావరణ కేంద్రం హెచ్చరిక

పలు జిల్లాల్లో వడగళ్ల వానలు

2



### బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజల ప్రయోజనాలు పట్టవు

### ఆ రెండు పార్టీలకు ఓట్లు..

## సీట్లే ముఖ్యం

2 లో

హైదరాబాద్,మార్చి21(ప్రజా అక్షరం):

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు వారి స్వప్రయోజనాలే ముఖ్యమని.. ఎన్నడూ రాష్ట్ర ప్రజల ప్రయోజాల గురించి పట్టించుకున్న పాపానపోలేదని మాజీమంత్రి కేటీఆర్ విమర్శించారు. ఒకవేళ తెలంగాణ ప్రజల గురించి ఆలోచిస్తే ఈపాటికే ఇంకా ఎంతో అభివృద్ధి సాధించేవారని అన్నారు.

### రోడ్లపై హరీష్ రావు

## గొప్పలు

- బిఆర్ఎస్ హయాంలో గ్రామాలకు పెద్ద ఎత్తున రోడ్లు
- వికారాబాద్ జిల్లాలో రోడ్లు లేక పిల్లను ఇవ్వడం లేదన్న స్పీకర్
- దిమ్మతిరిగి షాక్‌కు గురైన హరీష్ రావు
- గజ్వేల్, సిద్ధిపేట, సిరిసిల్లలకే రోడ్లు వేశారన్న కోమటిరెడ్డి



2 లో

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో హరీశ్ రావు భేటీ...

## అందుకే కలిశాం



మిగతా 2 లో

### బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి,



## మాజీ ఎమ్మెల్యేల భేటీ

మిగతా 2 లో

## రాజకీయ లబ్ధికోసమే హిందీ వివాదం

హిందీ ఏ భాషకూ వ్యతిరేకం కాదు

తమిళంలో మెడికల్ , ఇంజనీరింగ్ విద్య మాలక్ష్యం



2 లో

కాశ్మీర్‌లో పరిస్థితులు దారికొస్తున్నాయి

ఉగ్రవాద నిర్మూలనలో రాజీపడే ప్రసక్తి లేదు

రాజ్యసభలో హోంమంత్రి అమిత్ షా వెల్లడి

మన ప్రజా డిజిటల్ పత్రిక

అక్షరం

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# సంపాదకీయం

## దక్షిణాధిపత్య రాజకీయం !

దక్షిణ రాష్ట్రాల్లో పాగా వేయలన్నది బిజెపి ఆశ..దాన్ని ద్దుకోవాలన్నది డిఎంకె తదిర ప్రాంతీయ పార్టీల వ్యూహం. అందుకే తొలుత హిందీ వ్యతిరేకతతో మొదలైన యుద్ధం ఇప్పుడు డీ లిమిటేషన్ వ్యవహారం తెరపైరకి తెచ్చారు. నిజానికి డీ లిమిటేషన్ వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదు. అయితే రాజకీయం కనుక రచ్చ చేయాలన్నదే రాకీయ పార్టీల లక్ష్యం. మొన్న పార్లమెంట్ ఎన్నిల్లో బిజెపి కోరుకున్న 400 మార్కును దాటలేక పోయారు. దీంతో కొత్త వ్యూహాలను అమలు చేసేందుకు సిద్దం అవుతారని అందరికీ తెలుసు. బిజెపిని అధికారం నుంచి తొలగించకుండా పక్కాగా ప్లాన్ చేయడమెలా అన్నది మోడీ ద్వయానికి బాగా తెలుసు. అందుకే వారు దక్షిణాది వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ఉత్తరాదిలో రాముడు రక్షిస్తాడన్న ధీమా వచ్చేసింది. రామనామం ఉత్తరాదిలో ఊపేస్తోంది. అనన్య సాధ్యమైన అయోధ్య సాకారం అయ్యింది. దీంతో ఉత్తరాదిలో బిజెపికి తిరుగులేదన్న విధంగా పరిస్థితులు ఉన్నాయి. కానీ దక్షిణాది పరిస్థితి వేరు. కర్నాటక కూడా చేజారిపోయింది. తెలంగాణలో వచ్చిన అవకాశాన్ని చేజేతులా జారవిడుచుకున్నారు. తెలంగాణలో 17 సీట్ల కోసం పోటీపడి 8సీట్లు సాధించారు. ఇదే తరహాలో మిగతా రాష్ట్రాల్లోనూ గెలవాల్సి ఉంది. ఒడిషాలో అధికారం చేపట్టారు. అందుకే తమిళనాడు, కర్నాటక, కేరళ, తెలంగాణల్లో పట్టు సాధించేంవదుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. దక్షిణాదిని గుప్పిట పెట్టుకోవాలని పట్టుదలగా ఉన్నారని కనిపిస్తోంది. తాజాగా కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ దారికొచ్చారు. మోడీని, ఆయన విదేశాంగ విధానాన్ని సమర్థిస్తున్నారు. ఇలా కొందరు నేతలతో బిజెపిని పొగిడించుకోవడం కూడా ఓ ఎత్తుగడే. తమిళనాట అన్నాడిఎంకె దూరమైనా చిన్నాచితక పార్టీలతో జతకట్టారు. గవర్నర్‌గా ఉన్న తమిళసై మళ్లీ రాజకీయ అరంగేట్రం చేసినా ఫలితం దక్కలేదు. అయితే అన్నామలై అక్కడ గట్టిగానే పోరాడుతున్నారు. బిజెపిని ముందునుంచి ప్రజలు ఉత్తరాది పార్టీగానే గుర్తిస్తూ వచ్చారు. అయితే దానిని తిరగరాస్తూ కర్నాటకలో కాలుమోపారు. కానీ స్థానిక నాయకత్వం నిర్లక్ష్యం, అవినీతి కారణంగా గత అసెంబ్లీ మూల్యం చెల్లించుకోక తప్పలేదు. బిజెపి జాతీయవాదానికి దేశవ్యాప్త ఆమోదం కోసం యత్నిస్తోంది. భారతదేశంలో బిజెపి అంతటా విస్తరించిందని చెప్పుకోవడం కూడా అవసరం. అందుకే విజయం కోసం భారతీయ జనతాపార్టీ తీవ్రంగా యత్నిస్తోంది. గత పదేళ్ల బిజెపి పాలనా కాలం తీసుకుంటే అన్ని రాష్ట్రాల్లో విస్తరించేందుకు చేయని ప్రయత్నం లేదు. కేవలం నినాదాలకే పరిమితం కాకుండా అభివృద్ధి, సెంటిమెంట్ ఎజెండాలను కలుపుకుని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈశాన్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధికి పెద్దపీట వేసింది. బెంగాల్ లోను, దక్షిణ రాష్ట్రాల్లో గెలుపు కోసం బూత్‌లెవల్ కార్యాచరణను అమలు చేస్తోంది. క్షేత్రస్థాయి నుంచి పనిచేసుకుంటూ పథకం ప్రకారం బలాన్ని పెంచుకోగలిగిన శక్తిని బీజేపీ ప్రదర్శిస్తోంది. కార్యశీలురైన నాయకులు, కార్యకర్తలు దండిగా ఉన్నారు. ఫలితాలు ఎట్లా ఉన్నా, వారు అలుపెరగకుండా ప్రయత్నాలన్ని చేస్తూనే ఉన్నారు. కర్ణాటక అపజయం బీజేపీకి కొత్తేమీ కాదు. పొత్తులతోనో, ఫిరాయింపులతోనో బీజేపీ కర్ణాటకలో ఒకటి రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు ఒక మైనర్ భాగస్వామిగా అయినా ప్రభుత్వంలో ఉన్నది. తెలంగాణలో తగినంత ఉనికితో ఎప్పటి నుంచో సత్తా చాటుతోంది. గత పార్లమెంటు ఎన్నికలలో 8 స్థానాలతో, సుమారు 20 శాతం ఓట్లతో తన ఉనికిని విస్తరించుకోగలిగింది. కేరళలో 2016లో ఒక ఎమ్మెల్యేను గెలిపించుకున్న బీజేపీ, 2021లో 11 శాతానికి పైగా ఓట్లను సంపాదించింది. అక్కడక్కడా ఉనికిలో ఉన్నప్పటికీ దక్షిణాది ఇంకా పట్టుబడలేదన్న లోటు మాత్రం బీజేపీకి ఉన్నది. దక్షిణాదిలో విస్తరించాలన్న ఆకాంక్ష బీజేపీకి, మోదీకి అంతిమలక్ష్యంగా మారింది. అందుకే దక్షిణాదిపై ఎక్కువగా దృష్టి సారించారు. తమిళనాట చెలరేగుతున్న నిరసలు, ఉద్యమాలను తమకు అనుకూలంగా మలచుకుంటున్నారు. హిందీ వ్యతిరేకతను ప్రజలే ఛీత్కరించుకునేలా చేస్తున్నారు. డీలిమిటేషన్ కారణంగా ఉత్తరాదిలో మరిన్ని సీట్లు పెరిగే అవకాశమున్నట్లు డిఎంకు తదితర పార్టీలు ఆందోళన చెందుతున్నాయి. తమిళనాడు, కేరళల్లో ప్రస్తుతానికి పరిస్థితి ఆశాజనకంగా ఉంది. మోడీ వ్యక్తిగత ఛరిష్మా కూడా పనిచేస్తోంది. ఆ రెండు రాష్ట్రాల్లో గతం కంటే ఓట్లు, సీట్లు పెంచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. కర్ణాటకలో ఇప్పటికే కాంగ్రెస్ పాలన మీద విముఖత కలిగిందన్న ప్రచారం మొదలయ్యింది. గతంలో ఉన్న బలాన్ని నిలుపుకోవడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, జనసేన, బీజేపీ కూటమి ఏర్పాటు కావడంతో అక్కడ విజయం సాధించడం ద్వారా కొంత పట్టు నిలుపుకుంది. పవన్ కళ్యాణ్ పేరుకు జనసేనానిగా ఉన్నా, ఆయన ఆశలు,ఆశయాలు బిజెపితో పెనవేసుకుంటున్నాయి. ఆయన వీరికి తురుపుముక్కగా ఉంటారనడం లో సందేహం లేదు. ఈ కలయిక దీర్ఘకాలికంగా బీజేపీ విస్తరణ ప్రయత్నాలకు తోడ్పడగలదు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభావం గణనీయంగానే పెరిగింది. ఇప్పుడది ఆ పార్టీకి కీలకమయిన విజయం అవుతుందని భావిస్తోంది. తెలంగాణలో అధికప్రభావం చూపగలిగితే కనుక, బీజేపీ వెంటనే రెండో స్థానానికి, అతి త్వరలో అధికారస్థానానికి చేరుకోగలుగుతుంది. దక్షిణ భారతదేశంలో తమిళనాడుతో పాటు మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో పాగా కోసం బిజెపి అహరహరం అందుకే కృషి చేస్తోంది. డిఎంకె ఎత్తులకు పైఎత్తులు వేస్తోంది. వారు చేసే డీలిమిటేషన్, హిందీవ్యతిరేక ఆందోళనలను తనకు అనుకూలంగా మలచుకుంటోంది. తమిళనాడులో గత బీజేపీకి ప్రస్తుత బీజేపీకి పూర్తిగా తేడా కనిపిస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నామలై బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి క్షేత్రస్థాయిలో పార్టీ బలపడుతూ వస్తోంది. పాదయాత్రలతో పాటు.. డీఎంకే అవినీతిపై ఆయన ఆరోపణలు చేస్తూ.. ఆధారాలు విడుదల చేశారు. దీంతో డీఎంకే సైతం బీజేపీని టార్గెట్ చేయడం మొదలుపెట్టింది. దీంతో డీఎంకే, అన్నాడీఎంకే మధ్య పోరు.. డీఎంకే, బీజేపీగా అన్నామలై మార్చేశారు. ప్రధాని మోదీ సైతం తమిళనాడుపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇలా కేరళలోనూ ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో బిజెపికి కేంద్రంలో అధికారంలో ఉండడం కలసి వస్తోంది.

# అందుకే కలిశాం

మొదటిపేజీ తరువాయి

### పద్మారావు గౌడ్‌తో కలిసి ముఖ్యమంత్రిని కలిసిన హరీశ్ రావు

### దాదాపు పావుగంట పాటు సమావేశం

### సికింద్రాబాద్ నియోజకవర్గ సమస్యలపై కలిసినట్లు హరీశ్ రావు వెల్లడి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు సమావేశమయ్యారు. మాజీ మంత్రి పద్మారావు గౌడ్‌తో కలిసి ఆయన అసెంబ్లీలోని ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లారు. దాదాపు పావుగంట పాటు ముఖ్యమంత్రితో మాట్లాడారు. వీరిద్దరి భేటీ రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.సికింద్రాబాద్‌లో నెలకొన్న సమస్యలపై చర్చించేందుకే ముఖ్యమంత్రిని కలిసినట్లు హరీశ్ రావు తెలిపారు. ముఖ్యమంత్రితో భేటీ అనంతరం ఆయన మాట్లాడుతూ, సీతాఫల్‌మండిలో పెండింగులో ఉన్న ఎస్డీఎఫ్ నిధుల కోసం తాను, పద్మారావుగౌడ్ ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు.సీతాఫల్‌మండిలో ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఒకేచోట ఏర్పాటు చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 32 కోట్లు విడుదల చేసినట్లు ఆయన గుర్తు చేశారు. ఎన్నికల కోడ్ కారణంగా నిధులు నిలిచిపోయాయని తెలిపారు. ఆ నిధులను విడుదల చేయాలని కోరేందుకు ముఖ్యమంత్రిని కలిసినట్లు ఆయన వెల్లడించారు. తన నియోజకవర్గ సమస్యలపై మాట్లాడేందుకే పద్మారావుగౌడ్ తనను వెంటబెట్టుకొని వెళ్లారని ఆయన పేర్కొన్నారు.

# గొప్పలు

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,మార్చి21(ప్రజా అక్షరం):**

వికారాబాద్ జిల్లాలో రోడ్లు లేక, గ్రామాల్లో పిల్లలు ఇవ్వలేని దస్థితి ఉందని స్పీకర్ ప్రసాదరావు ముక్తసరిగా చేసిన వ్యాఖ్య..బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్ల గురించి మాట్లాడిన హరీష్ రావుకు షాక్ తగిలినట్లు అయ్యింది. బడ్జెట్ చర్చలో హరీష్ రావు మాట్లాడుతూ..బిఆర్ఎస్ హయాంలో ప్రతి గ్రామానికి, మండలానికి రోడ్డుల వేశామని అన్నారు. తమ ప్రభుత్వం గ్రామీణ రోడ్లకు అధికంగా ఖర్చుచేసిందని అన్నారు. దీనికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధీటుగా జవాబిచ్చారు. గజ్వేల్, సిరిసిల్ల, సిద్దపేట తప్ప రాష్ట్రంలో ఎక్కడా రోడ్లు వేయలేదన్నారు. కాంగ్రెస్ హయాంలో వేసినవే తప్ప పదేళ్లలో ఎక్కడా లేవన్నారు. అలాగే ఈ మూడు నియోజకవర్గాల కోసం అన్ని నిధులను వాడారని దుయ్యబట్టారు. ఇదే సందర్భంలో స్పీకర్ ప్రసాదరావు జోక్యం చేసుకుని..వికారబాద్ జిల్లాలో రోడ్లులేక పిల్లలకు పెళ్లిళ్లు కావడం లేదని ముక్తసరిగా అన్నారు. ఈంతో హరీష్ రావుకు దిమ్మతిరిగినంత పనయ్యింది. రోడ్లపై మరోరోజు చర్చకు సిద్దమని చెప్పి తప్పించుకున్నారు. అంతకుముందు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ...గ్రామీణ రోడ్లు, రాష్ట్ర రహదారులకు టోల్ విధించే ఆలోచన లేదని తెలిపారు. కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన 40 శాతం కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. వారికి ఆరు నెలలు లేదా మూడు నెలలకు చెల్లిస్తామన్నారు. ప్రతి గ్రామం నుంచి మండలానికి డబుల్ రోడ్లు వేయిస్తామని తెలిపారు. భారాస హయాంలో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌కే రోడ్లు వేశారని చెప్పారు. ఆ మూడు చోట్ల రోడ్లకు చివరికి సింగరేణి నిధులు కూడా వాడారని పేర్కొన్నారు. ఛాలెంజ్ చేస్తున్నా.. రాష్ట్రమంతా తిరిగి చూద్దామా అని హరీశ్‌రావుకు సవాల్ విసిరారు. కోమటిరెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు హరీశ్‌రావు తెలిపారు. భారాస హయాంలో ఆర్‌అండ్‌బీ పనుల గురించి లెక్కలు తీద్దామన్నారు. రోడ్ల గురించి ఒకరోజు ప్రత్యేకంగా చర్చిద్దామని హరీష్ చెప్పారు.–

# ఘాటు సమాధానం

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,మార్చి21(ప్రజా అక్షరం):**

శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వర్సెస్ మంత్రి సీతక్క మధ్య మాటల యుద్ధం జరిగింది. ముఖ్యమంత్రి రాష్ట్రం పరువు తీస్తున్నారని కవిత చేసిన వ్యాఖ్యలకు మంత్రి సీతక్క ఘాటుగా స్పందించింది. రాష్ట్ర పరువు తీసింది ఎవరని ఎదురు ప్రశ్నించారు. మీ కుటుంబమే రాష్ట్ర పరువు తీసింది.. మాకు ఢిల్లీ వ్యాపారాలు తెలియవు.. ఢిల్లీ వ్యాపారాలతో రాష్ట్రం పరువు తీసింది మీరు, మీ కుటుంబం అని మండిపడింది. కాంగ్రెస్ పార్టీది త్యాగాల చరిత్ర.. కరప్షన్ కి కేర్ ఆఫ్ అడ్రస్ బీఆర్ఎస్.. మహిళలకు అడుగడుగున అన్యాయం చేసింది టీ–ఆర్ఎస్.. మొదటి ఐదు సంవత్సరాల్లో మంత్రి పదవిలో మహిళలు లేరు, మహిళా కమిషన్ కి సభ్యులు లేరు.. మహిళలు పొదుపు చేసుకున్న 1800 కోట్ల అభయ హస్తం నిధులు ఇవ్వలేదు.. పావలా వడ్డీ ఇవ్వలేదు.. మహిళ సంఘాలకు ఇవ్వాల్సిన రూ. 3700 కోట్ల వడ్డీలు చెల్లించలేదు అని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేసారు. తెలంగాణను మీరు సస్యశ్యామలం చేస్తే, రైతులు ఎందుకు ఇబ్బందులు పడ్డారని మంత్రి సీతక్క ప్రశ్నించింది. మేము పంట కాలువలు మూసివేసినట్లు–గా టీ–ఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుంది.. బీఆర్ఎస్ పార్టీ డీఎన్ఏ లోనే కరప్షన్ ఉంది.. ఇష్టానుసారంగా ఎస్టిమేషన్స్ పెంచి దోచుకుతున్నారు.. మీరు నోటిఫికేషన్లు ఇస్తే నియామకాలను ఎవరు అడ్డుకున్నారు అని అడిగారు. మీరు చేయలేని ఉద్యోగాల భర్తీ మేం చేస్తున్నాం.. 59 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం.. మీరు అన్ని చేస్తే ప్రజలు ఎందుకు ఓడిస్తారు.. టీ–ఆర్ఎస్ పెద్దలు ఆత్మ పరిశీలన చేసుకోవాలని తెలిపింది. మీరు బంఫర్ మెజారిటీ–తో అధికారంలోకి రాలేదు.. మీరు మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు 63 సీట్లతో వచ్చారు అని తెలిపింది. మేము 65 సీట్లతో అధికారులకు వచ్చాం.. 10 ఏళ్లలో ఎన్ని ఇండ్లు ఇచ్చారని అడిగింది. ప్రజలకు ఇండ్లు ఇవ్వలేదు కాబట్టి మిమ్మల్ని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టారు.. మేము వచ్చి 15 నెలలు అయింది.. అప్పుడే అన్ని కావాలన్నట్టు–గా అక్కసు వేల కక్కుతున్నారు అని మండిపడింది. అయితే, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు దేశం కోసం ప్రాణాలు అర్పించారు.. వారి పేరు స్కీమ్స్ కి పెడితే ఎందుకంత కడుపు మంట అని ఎమ్మెల్సీ కవితను మంత్రి సీతక్క ప్రశ్నించింది. మీరు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇవ్వలేదు.. ఎన్నో హామీలు తుంగలో తొక్కారు.. రాష్ట్రం పరువు తీసింది మీరే.. తప్పుడు ప్రచారం చేయొద్దు.. ఎఫ్ఆర్బీఎం నిబంధనలకు విరుద్ధంగా అప్పల కోసమే కార్పొరేషన్లను ఏర్పాటు– చేశారు.. మీరు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు.

# రాజకీయ లబ్దికోసమే హిందీ వివాదం

మొదటిపేజీ తరువాయి

**న్యూఢిల్లీ,మార్చి21(ప్రజా అక్షరం:**

రాజకీయంగా లబ్ధి పొందేందుకు, అవినీతిని దాచి పెట్టేందుకే కొన్ని పార్టీలు భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా దుయ్యబట్టారు. భాష పేరిట ఇప్పటికే దేశంలో చాలా వరకు విభజన వచ్చిందని, ఇకపై ఎంతమాత్రం జరగబోదని రాజ్యసభలో వ్యాఖ్యానించారు. దక్షిణాది భాషలకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకమని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అమిత్‌షా మండిపడ్డారు. అలాగైతే తాను గుజరాత్ నుంచి, నిర్మలా సీతారామన్ తమిళనాడు నుంచి ప్రభుత్వంలో మంత్రులుగా ఎలా వ్యవహరిస్తున్నామని ప్రశ్నించారు. ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో అందించాలని తమిళనాడు ప్రభుత్వానికి గత రెండేళ్లుగా కోరుతున్నా. దానివల్ల మీ ఆర్థిక ప్రయోజనాలు నెరవేరవని భయపడుతున్నారని డిఎంకెకు చురకలంటించారు. మేం అధికారంలోకి వస్తే మెడికల్, ఇంజినీరింగ్ విద్యను తమిళ భాషలోనే అందిస్తాంమని అమిత్‌షా అన్నారు. తమిళనాడు అసెంబ్లీకి వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. హిందీ ఏ భాషకూ పోటీ కాదని, అన్ని భాషలకూ సోదర భాష అని పేర్కొనారు. ఈ మేరకు రాజ్యసభలో ఆయన వివిధ అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడారు. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య జాతీయ విద్యావిధానం, త్రిభాష అంశంపై వివాదం నెలకొన్న వేళ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొన్ని పార్టీలు తమ సొంత రాజకీయ ప్రయోజనాల కోసం భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయి. వారి అవినీతిని దాచుకునే ప్రయత్నిస్తున్నాయి. దేశంలోని అన్ని భాషలూ దేశానికి ఓ నిధి లాంటిది. హిందీ కూడా ఇతర భాషలకు సోదర భాషే అని అమిత్ షా అన్నారు.అక్కడి యువకులు ఉద్యోగాలు చేసుకుంటు–న్నారని తెలిపారు. సినిమాహాళ్లు నిండుతున్నాయని వెల్లడించారు. వాటి వల్ల 92వేల మంది ప్రాణాలు కోల్పోయారు. మోదీ ప్రభుత్వ పాలనలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం వల్ల మరణాలు 70 శాతం తగ్గాయి. ఉగ్రఘటనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా 'ఒకే రాజ్యాంగం– ఒకే జెండా' అనే రాజ్యాంగ నిర్మాతల కలను మోదీ ప్రభుత్వం నెరవేర్చింది. ఇప్పుడు కశ్మీర్‌లో సాయంత్రం పూట కూడా సినిమాహాళ్లు తెరిచే ఉంటు–న్నాయి. జీ20 సమావేశాలు జరిగాయి. 2019 నుంచి 2024 వరకు అక్కడి యువతకు 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. స్వయం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య, పెట్టు–బడులు పెరిగాయన్నారు. ఉరి, పుల్వామా ఘటనలు



జరిగిన రోజుల వ్యవధిలో మెరుపు దాడులు, వైమానిక దాడులు చేసిన ఈ ప్రభుత్వం పాకిస్థాన్‌కు గట్టి బదులిచ్చింది. అలాగే మార్చి 31, 2026 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమవుతుంది. రాజకీయ భావజాలం మద్దతున్న ఉగ్రవాదాన్ని విస్తరించకుండా అడ్డుకుంటాం. అలాగే రూ. 1.25 లక్షల కోట్ల విలువైన డ్రగ్స్‌ను సీజ్ చేశామని కేంద్రహోంశాఖ పనితీరుపై చర్చ సందర్భంగా అమిత్ షా వెల్లడించారు.

మొదటిపేజీ తరువాయి

# సీట్లే ముఖ్యం

కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యమని ఆ రెండు పార్టీలకు తెలంగాణ ప్రయోజనాలు, అభివృద్ధి, ఆకాంక్షలు పట్టవని విమర్శించారు. ఆ పార్టీల ప్రజాప్రతినిధులు కొత్త పరిశ్రమలు కావాలని అడగరని, ఉన్న పరిశ్రమలను ఉంచాలని కోరరని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూల్చే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా, తూకానికి అమ్మే పనిలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఉన్నాయని మండిపడ్డారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరని, ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెడ్తరని ధ్వజమెత్తారు. అందుకే మంటికైనా ఇంటోడే కావాలని ఊరికే అనలేదన్నారు. 'బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరు... ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెడ్తరు. బీజేపీ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ నోరు తెరిచి దీని గురించి మాట్లాడరు. కాంగ్రెస్ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, 64 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ ఈ అన్యాయాన్ని ప్రశ్నించరని నిలదీశారు. ఈ కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యం. తెలంగాణ ప్రయోజనాలు, తెలంగాణ అభివృద్ధి, తెలంగాణ ఆకాంక్షలు ఈ పార్టీలకు పట్టవు.' అని కేటీఆర్ విమర్శించారు.

# మాజీ ఎమ్మెల్యేల భేటీ

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి, తుంగతుర్తి, ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు పైళ్లశేఖర్‌రెడ్డి, గాదరి కిశోర్, గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిలు శుక్రవారం ఎర్రవెల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్.. బీఆర్ఎస్ రజతోత్సవాల నిర్వహణ, వరంగల్ బహిరంగ సభ, తదితర అంశాలపై వారికి దిశానిర్దేశం చేశారు. త్వరలోనే ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మిగిలిన ఎనిమిది నియోజకవర్గాల ముఖ్యనేతలతో సమావేశం ఉంటుందని తెలిపారు.

# తెలంగాణలో వడగళ్ల వానలు

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,మార్చి21(ప్రజా అక్షరం):**

తెలంగాణలోని పలు చోట్ల ఉరుములు మెరుపులు, వడగళ్లతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇదే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. ఆదివారం కొన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉండొచ్చని అంచనా వేసింది. కాకపోతే, ఈదురు గాలులు మాత్రం గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని పేర్కొంది. రాగల మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సామాన్యంగా ఉండడంతో పాటు– క్రమంగా పెరిగే అవకాశాలున్నాయని వాతావరణ కేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఇకపోతే ఎండలు మండిపోతున్న వేళ తెలంగాణలోని పలు జిల్లాల్లో అకాల వర్షం అకాల కురిసింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్‌లలో పలుచోట్ల వర్షం కురవగా.. మరికొన్నిచోట్ల వడగళ్లతో పడిన వానలకు పంటలు దెబ్బతిన్నాయి. నిజామాబాద్ జిల్లాలో ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో వర్షం కురిసింది. ధర్పల్లిలోని వాడి గ్రామంలో వడగళ్ల వానకు వరిధాన్యం నేలరాలింది. మెదక్ పట్టణంలోని జంబికుంట వీధిలో ఓ ఇంటిపై పిడుగు పడింది. దీంతో సిద్ధయ్య అనే వ్యక్తి ఇంట్లో సామగ్రి ధ్వంసమైంది. ఆ సమయంలో మనుషులు ఎవరూ ఇంట్లో లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. కరీంనగర్‌లోని చొప్పదండి మార్కెట్లో మొక్కజొన్న తడిసిపోయింది. మెదక్ పట్టణం, మెదక్, పాపన్నపేట మండలాల్లో ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి మామిడికాయలు నేలారాలాయి. సిద్ధిపేట జిల్లాలో దుబ్బాక, మిర్దొడ్డి, తొగుట మండలాల్లో వర్షం కురిసింది.

# సిఎంతో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల భేటీ

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,మార్చి21(ప్రజా అక్షరం):**

తెలంగాణ అసెంబ్లీలోని సీఎం ఛాంబర్ లో రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, పద్మారావు కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో అరగంటకు పైగా ఇద్దరు భేటీ అయ్యారు. ఇక, సమావేశం తర్వాత మాజీ మంత్రి హరీష్ రావు, పద్మారావు మీడియాతో చిట్ చాట్ చేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఉన్న సమస్య కోసం సీఎం దగ్గరకు వెళ్ళాం.. మేము వెళ్లేసరికి సీఎం రూమ్ నిండా మంది ఉన్నారు.. 15 నిమిషాల పాటు రేవంత్ రెడ్డితో ఏమి మాట్లాడలేదు.. ఆ తర్వాత పద్మారావు నియోజకవర్గంలో కేసీఆర్ మంజూరు చేసిన హై స్కూల్, కాలేజీ పనులను వెంటనే ప్రారంభించాలి కోరాం.. సీఎం వెంటనే వేం నరేందర్ రెడ్డికి ఓ పేపర్ ఇచ్చి చేయమని చెప్పారు.. పద్మారావు రమ్మన్నాడు అని నేను కూడా వెళ్ళాను అని హరీష్ రావు చెప్పుకొచ్చారు. ఇక, డీ లిమిటేషన్ పై కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో పెట్టిన మీటింగ్ ను బహిష్కరించామని హరీష్ రావు తెలిపారు. చెన్నైలో జరిగే మీటింగ్ కాంగ్రెస్ ఆర్గనైజ్ చేయట్లేదు అని వెల్లడించారు. డీఎంకే పార్టీ వాళ్ళు పిలిచారు అని మేము వెళ్తున్నాం.. డీఎంకే మాకు ఫ్రెండ్లీ పార్టీ అని పేర్కొన్నారు. అయితే, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై పీసీ ఘోష్ కమిటీ నివేదిక గురించి నాకు తెలియదు.. అది ఎప్పుడు వస్తుందో కూడా నాకు గుర్తు లేదు అని తేల్చి చెప్పారు. అలాగే, వీరితో పాటు మాజీ మంత్రి మల్లారెడ్డి ఫ్యామిలీ సైతం సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. మెడికల్ కాలేజీ సీట్ల పెంపు కోసం ముఖ్యమంత్రిని కలిసినట్లు– తెలిపారు.

# ప్రశాంతంగా జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు

**:- అదనపు కలెక్టర్ డి.వేణు**

**:- తొలి రోజు 99.87% విద్యార్థులు హాజరు**



పెద్దపల్లి మార్చి 21

(ప్రజా అక్షరం ప్రతినిధి):-

జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు.బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు రామగిరి మండలం లోని వాణి హై స్కూల్ పదవ తరగతి పరీక్ష సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి పరీక్షలకు 7 వేల 388 విద్యార్థులు హాజరు కానుండగా 41 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు.జిల్లాలో మొదటి రోజు తెలుగు పేపర్ పరీక్ష జరిగిందని, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 15 సెంటర్లను, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 3 సెంటర్లను, జిల్లా విద్యాశాఖ అధికారి 6 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు.మొదటిరోజు పరీక్షకు 7388 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7379 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.87% హాజరు శాతం ఉందని అన్నారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య మిషన్ పథకాన్ని రెగ్యులర్ చేయాలి

**ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి**

**సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సి ఆర్ గోవింద్ రాజ్ డిమాండ్**

**జిల్లావ్యాప్తంగా పిహెచ్ సి , సబ్ సెంటర్ల ముందు నిరసనలు తెలియజేసిన ఆశ వర్కర్లు**



నారాయణపేట, మార్చి 21

(ప్రజా అక్షరం ప్రతినిధి )

దేశ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం జాతీయ ఆరోగ్య మిషన్ పథకాన్ని రెగ్యులరైజ్ చేసి ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించి అమలు చేయాలని నారాయణపేట జిల్లా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ , కర్ని పి హెచ్ సి అధ్యక్షురాలు యశోద, ఇందిరా, అమీనా బేగం డిమాండ్ చేశారు. శుక్రవారం మక్తల్ మండలంలోని కర్ని పి.హెచ్.సి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ప్ల కార్డ్స్ పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు .నిరసన కార్యక్రమంలో ఆశలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఆశ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (AWFFI) ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఆందోళనలు చేస్తున్నామన్నారు.45, 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం పెన్షన్ సామాజిక భద్రత ప్రయోజనాలను ఆశా కార్యకర్తలు కల్పించాలన్నారు. కరోనా కట్టడిలో ఆశ కార్యకర్తలు తగిన రక్షణ కవచాలు లేకున్నా తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశ ప్రజల ప్రాణాలను కాపాడినారన్నారు.అందుకే ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) ఆశా కార్యాకర్తలను గ్లోబల్ లీడర్ గా గుర్తించిందన్నారు .జాతీయ ఆరోగ్యం మీషన్( NHM) పరిధిలో దేశ వ్యాప్త 10 లక్షలు 9 వేల మంది ఆశలు పనిచేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ హెచ్ ఎం జాతీయ ఆరోగ్య మిషన్(NHM)ను శాశ్వత ఆరోగ్య కార్యక్రమం పథకంగా మార్చాలని డిమాండ్ చేశారు .దేశ వ్యాప్తంగా ఒకే విధమైన పని పరిస్థితులను అమలులోకి తీసుకురావాలన్నారు. వేతనంతో కూడుకున్న ప్రసూతి సెలవులు 20 రోజుల క్యాజువల్ లీవులు వైద్య సెలవులు అమలు చేయాలన్నారు. సీనియార్టీ ప్రకారం ఆశలను ఏఎన్ఎంలుగా పదోన్నతి కల్పించాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడుకున్న అవినీతిపత్రం కర్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తిరుపతి గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ నాయకులు అనిత, సుజాత,, అనురాధ, యు సావిత్రమ్మ, రాజేశ్వరి, ఆశ కళావతి, పుష్ప రవీంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## భార్యను హత్య చేసిన భర్త అరెస్ట్...

# రిమాండ్ కు తరలింపు

**నిందితుడి వివరాలను వివరించిన డీఎస్పీ నల్లపు లింగయ్య**



నారాయణపేట, మార్చి 21

(ప్రజా అక్షరం ప్రతినిధి ):

నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్యానాయక్ తండాలో భార్యను హత్య చేసిన నిందితుడైన భర్తను శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి నల్లపు లింగయ్య తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్టీలో సమావేశంలో డీఎస్పీ లింగయ్య నిందితుడి వివరాలను వెల్లడించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ... నారాయణపేట మండల, పరిధిలోనీ రెడ్య నాయక్ తాండలో నిన్న (తేది:20.03.2025) నాడు జరిగిన హత్యకు సంబంధించిన నిందితుడు వినోద్ నాయక్ తండ్రి శంకర్ నాయక్ వయస్సు 20 సం.లు నిందితుడి మేనమామ కూతురు అయిన శారు రాథోడ్ తండ్రి లోక్య నాయక్ వయస్సు 20 సం.లు మిదితండకు చెందిన అమ్మాయితో దాదాపు రెండు నెలల క్రితం (21.01.2025) నాడు పెద్దలు వివాహం చేశారు, కానీ నిందితుడినికి శారు రాథోడ్ తో పెళ్లి ఇష్టం లేదు. తన తల్లి యొక్క అన్న కూతురు కనుక వద్దు అని ఎదురు చెప్పకుండా పెళ్లి చేసుకున్నాడు. అప్పడి నుండి ఇద్దరు దూరంగానే ఉంటున్నారు. కాని నిందితుడినికి వేరే అమ్మయిని పెళ్లి చేసుకోవాలని ఆలోచన మనసులో బలంగా ఉండెను. ఎలాగైనా శారు రాథోడ్ ని అడ్డు తొలగించుకోని వేరే అమ్మయిని పెళ్లి చేసుకోవాలని తేది:19.03.2025 నాడు రాత్రి అందాజ 8- 00 గంటల సమయంలో నిందితుడు తన భార్య శారురాథోడ్ తో ఎలాంటి కారణం లేకుండా గొడవ పెట్టుకొని, ఆమెను కొట్టినాడు. తర్వాత నిందుతుని తల్లిదండ్రులు వచ్చి ఎందుకు గొడవ పెట్టుకొని కొడ్డుతున్నావు అని అడుగాగ, నిందితుడు ఇంట్లో నుంచి బయటకి వెళ్ళిపోయాడు. తర్వాత అదే రోజు రాత్రి 10- 00 గం.. సమయంలో నిందుతుడు తిరిగి ఇంటికి వచ్చి, ఎలాగైనా తన భర్యను చంపాలనే ఉద్దేశ్యంతో తన భార్యతో మళ్ళి గొడవ పెట్టుకొని,ముందే వేసుకొన్న పథకం ప్రకారం ఆమె గొంతును తన రెండు చేతులతో గట్టిగ నొక్కగా ఊరిపి ఆడక కొద్ది సేపు తర్వాత ఆమె చనిపాయింది. ఇట్టి నేరం తన మిధకు రాకుండా ఆమె చనిపొయిన తరవాత చిరెతో వూరివేసుకోన్నట్లు నమ్మించడానికి మరియు ఎదో పురుగుల మందు తాగి మరణించింది అని నమ్మించడానికి ప్రయత్నం చేసినాడు కానీ అది కుదరక పోవడం తో అక్కడినుండి పారిపోయాడు నిందితుడు ఈరోజు నారాయణపేట పట్టణంలో బారంబవి దగ్గర ఉండగా అతని అదుపులోకి తీసుకొని మృతురాలిని చంపడానికి ఉపయోగించిన చీర ను స్వాధీనం చేసుకోనీ నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి లింగయ్య తెలిపారు. ఈ కేసు ఇన్వెస్టిగేషన్ ఇన్చార్జ్ ఆఫీసర్ మరికల్ సీఐ రాజేందర్ రెడ్డినీ, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లునీ, పోలీస్ సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

# రైతాంగ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలి

**రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయాలి**

**రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేకా అశోక్ రెడ్డి**



రామన్నపేట మార్చి 21

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసి రైతాంగ సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేకా అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిరిపురం గ్రామంలో రైతు సంఘం సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సంవత్సరం క్రితం రాష్ట్రంలో అధికారం కు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అనేక హామీలు ఇచ్చిందని రైతాంగ హామీల నెరవేర్చడంలో చొరవ చూపాలని అన్నారు. 42 లక్షల మంది రైతులకు కేవలం 25 లక్షల మంది రైతులకు31వేల కోట్లకు గాను 21వేల కోట్లు చెలించగా ఇంకా 17 లక్షల మంది రైతులకు 10 వేల కోట్లు ఋణమాఫీ కాలేదని అన్నారు. రైతులు అప్పులు తెచ్చి వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతు భరోసా 15వేల రూ. ప్రకటించి దానిని 12 వేలకు కుదించి పూర్తిస్థాయిలో అందివ్వకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, ఇప్పటికీ మూడు ఎకరాల వరకు కూడా పడలేదని భరోసా ఇవ్వాలని అన్నారు. బోనస్ 500రూ పూర్తి స్థాయిలో చెల్లించలేదని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. రైతు బీమా 59 సంవత్సరాల నుండి 65 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. కరువు తాండవించడంతో వరి పంట వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయి ఆందోళన చెందుతున్నారని పంట నష్టపరిహారాన్ని అంచనా వేయలేదు, నష్టపోయిన రైతులకు ఎకరానికి 30 వేల రూపాయల పరిహారం అందివ్వాలన్నారు. ధర్మారెడ్డి పల్లి, పిలాయిపల్లి కాల్వలకు నీరందక భూగర్భ జలాలు అడిగింటాయని దీని మూలంగానే పంటలు ఎండిపోయాయని వెంటనే ఈ రెండు కాలువలను పూర్తి చేసి చెరువులు కుంటలు నింపి నీరందివ్వాలని లేనిపక్షంలో రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, మాజీ ఎంపిటిసి బడుగు రమేష్,రాపోలు ప్రభాకర్, బలుగూరి ఉపేందర్, మాజీ చైర్మన్లు దోమలపల్లి నర్సింహా సిల్వారు సత్తయ్య, దాడి మల్లారెడ్డి,ఏళ్ల రుక్మారెడ్డి, దాడి సుభాష్ రెడ్డి, మోటే మల్లేశం, బల్గురి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ శివాలయంలో భద్రాద్రి రామునికి తలంబ్రాలు ఒలిచే కార్యక్రమం

గోదావరిఖని మార్చి 21 (ప్రజా అక్షరం ప్రతినిధి):-

స్థానిక మార్కండేయ కాలనీలో శుక్రవారం మార్కండేయ శివాలయంలో ఉదయం10 గంటలకు మన చేతితో మనమే వడ్లను ఓలిసిన తలంబ్రాలను మన భద్రాద్రి రామయ్య కు సమర్పించాలని ఉద్దేశం తోటి 108 మంది ముత్తైదువులతో మార్కండేయ శివాలయంలో వడ్లను ఒలిసే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ తలంబ్రాలను శనివారం భద్రాచలంలో అప్పగించడం జరుగుతుంది. దేవదేవుడైన భద్రాద్రి రామయ్య కల్యాణ మహోత్సవంనకు మన మార్కండేయ శివాలయం లో ఓలిచిన వడ్లను తలంబ్రాలుగా భద్రాదికి పంపించడం ఎంతో సంతోషాన్ని కలిగించింది.భక్తితో, రామనామస్మరణతో 108 మంది ముత్తైదువులతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని దుర్గా వాహిని మాతృశక్తి జిల్లా సహ సమయోజక అన్నపూర్ణ, ఇంద్ర వి హెచ్ పి సభ్యులు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంచి కట్ల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి బండారి రాజమల్లు, ఉపాధ్యక్షులు తాటిపాముల రాజేష్, లెంకల రాజిరెడ్డి, తోకల మల్లయ్య, బోయిరి కొమరయ్య, బత్తుల నారాయణ, అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.



# ఆర్జీ1 పర్సనల్ డిపార్ట్ మెంట్, సంక్షేమాదికారులతో సమీక్ష సమావేశం

గోదావరిఖని మార్చి 21 (ప్రజా అక్షరం ప్రతినిధి):-

ఆర్జి.1 ఏరియాలోని గనులు మరియు డిపార్ట్ మెంట్స్ లలో పని చేస్తూ గైర్హాజర్ ఉద్యోగుల గురించి, సిఎంపిఎఫ్ నామినేషన్లు పెండిగ్ కారుణ్య నియామక ఉద్యోగాలు, టర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులపై అన్ని గనుల సంక్షేమాదికారులతో డిజిఎం పర్సనల్ దేవరకొండ కిరణ్ బాబు, పర్సనల్ అధికారులు, సంక్షేమాదికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడము జరిగినది.ఈ సమీక్షా సమావేశంలో ఆర్జి 1 ఏరియాలోని కార్మికులకు సంబందించిన పలు అంశాల గురించి చర్చించటం జరిగింది. పదవీ విరమణ పొందిన ఉద్యోగుల టర్మినల్ బెన్ ఫిట్స్ చెల్లింపు, పెన్షన్ సంబంధిత సమస్యలు మరియు ట్రాన్స్ ఫర్ విధులకు గైర్హాహాజరు అవుతున్న కార్మికులకు సంబందించిన కౌన్సిలింగ్ వివరాలు మరియు హాజరు శాతం పెంచుటకు చేపట్టవలసిన ప్రణాలికలు, సి.ఏం.పి.ఎఫ్ నామినేషన్స్, కారుణ్య నియమకాలు,క్వార్టర్ అలాట్ మెంట్, కోర్ట్ కేసుల వివరాలు,బదిలీలకు సంబందించిన మరియు అర్జీ.1 లోని ఇతర పర్సనల్ డిపార్ట్ మెంట్ కు సంబందించిన, ఉద్యోగులకు చెందవలసిన సంక్షేమ సదుపాయాలు,బెన్ ఫిట్స్ గురించి ఈ సమావేశంలో చర్చించటం జరిగింది.ఈ సమావేశంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పి.ఓ సారంగపాణి, హనుమంత రావు, సంక్షేమ అధికారులు రవీంధర్, గణేశ్, ఇక్బాల్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# 14వ డివిజన్లో తడిచెత్త,పొడి చెత్తపై అవగాహన కార్యక్రమం

గోదావరిఖని మార్చి 21 (ప్రజా అక్షరం ప్రతినిధి ):-

శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం కార్పొరేషన్ ఇంచార్జి కమీషనర్ అరుణ శ్రీ ఆదేశానుసారం రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని 14వ డివిజన్లో గల వీర్లపల్లిలో ఇంటింటికి చెత్త సేకరణ పై మరియు తడి చెత్త పొడి చెత్తను వేరుచేసే అంశాలపై మహిళలతో అవగాహన కల్పించడం జరిగింది. చెత్తను ఖాళీ ప్రదేశాల్లో,కాలువలో వేయడం వలన అంటు వ్యాధులు ప్రభలే అవకాశాలు ఉన్నాయని, తడి చెత్తతో స్వచ్ఛమైన ఎరువును తయారు చేసుకోవచ్చని వివరించడం జరిగింది. చెత్తను రోడ్లపై, కాలువలలో, ఖాళీ ప్రదేశాలలో వేసినచో జరిమానా విధించడం జరుగుతుందని కూడా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా సానిటరీ సూపర్వైజర్ ఆదేపు శ్రీనివాస్, ఆర్పి స్నేహలత, డివిజన్ ప్రజలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# రేణుక ఎల్లమ్మ గుడికి విరాళం అందించిన బత్తిని కనకయ్య


గోదావరిఖని మార్చి 21 (ప్రజా అక్షరం ప్రతినిధి):-

గోదావరిఖని మార్కండేయ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ గుడి ప్రారంభోత్సవానికి ఓసిపి వన్ రిటైర్డ్ కార్మికుడు బత్తిని కనకయ్య గోదావరిఖని ఉదయ నగర్ లోని తన నివాసంలో గౌడ కుల బాంధవులకు 10,016/- రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బత్తిని కనకయ్య గౌడ్ కుటుంబ సభ్యుల తోపాటు గౌడ సంఘం నేతలు మెరుగు హనుమంతు గౌడ్,సురేందర్ గౌడ్,అంజన్న గౌడ్ పరుశురాం గౌడ్,శ్రీనివాస్ గౌడ్, రామ్మూర్తి గౌడ్,నాగభూషణం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘాల పిలుపు జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరుతో మలుపు

**జనగామ జిల్లా, తెలంగాణ (మన ప్రజా అక్షరం ప్రతినిధి )**

జనగామ జిల్లాకీ బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న పేరును పెట్టాలని గౌడ సంఘాల ఆధ్వర్యంలో ఒక రోజు దీక్ష కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న మోకు దెబ్బ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామి గౌడ్ మాట్లాడుతూ జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని, ఈ ప్రాంతంలో పాపన్న ఏలిన కోటలను టూరిజంగా ప్రకటించాలని, ట్యాంక్ బండ్ పై సర్వాయి పాపన్న విగ్రహాన్ని నెలకొల్పాలని, గీత కార్మికులకు బడ్జెట్లో 1000 కోట్లు ఏర్పాటు చేయాలి, గీత కార్మికుల ఎక్స్‌గ్రిషియా 10 లక్షలు పెంచాలని, గీతా కార్మికులకు పెండింగ్ లో ఉన్న ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. జనగాం జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టేంత వరకు విశ్రమించేదే లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పల్సం సోమన్న గౌడ్, బద్ధి పరుశురాములు గౌడ్, అంబాల నారాయణ గౌడ్, రమేష్ గౌడ్, విశ్వనాథం గౌడ్,పూదరి సంతోష్ కుమార్ గౌడ్, కాలేంధర్ గౌడ్,బాగయ్య గౌడ్, వివిధ గౌడ సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.








## అసంఘటితరంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటే అక్రమ అరెస్టులా?

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూరు ఆంజనేయులు

**నారాయణపేట, మార్చి 21( ప్రజా అక్షరం ప్రతినిధి ):**

తెలంగాణ రాష్ట్రంలో బిల్డింగ్ కార్మికులు , బీడీ కార్మికులు ట్రాన్స్పోర్ట్, హామాలి, సెక్యూరిటీ గార్డ్స్ తదితర అసంఘటిత రంగా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నేడు సిఐటియు ఆధ్వర్యంలో హైదరాబాదులో తలపెట్టిన మహాధర్నకు ప్రశాంతంగా వెళుతుంటే పోలీసు శుక్రవారం తమను అక్రమంగా అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూరు ఆంజనేయులు ప్రశ్నించారు. మహా ధర్నాను అడ్డుకునేందుకు ప్రభుత్వం ఎక్కడికక్కడే సిఐటియు నాయకులను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం నిరంకుశ పాలనకు నిదర్శనమని విమర్శించారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గ సమస్యలు పరిష్కరించకుండా కార్మిక నేతలను అరెస్టు చేయడం దారుణమని విమర్శించారు. మాగనూరు మండల కేంద్రంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు కోల్పూర్ నరసింహలను అరెస్టు చేసి సంబంధిత పోలీస్ స్టేషన్ లకు తరలించడం దారణమని విమర్శించారు .కార్మిక నేతలను అరెస్ట్ పైన ప్రభుత్వం దృష్టి పెట్టడం కంటే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.




## పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద జిల్లా వ్యాప్తంగా భారీ బందోబస్తు

### జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట, మార్చి 21 (ప్రజా అక్షరం ప్రతినిధి ):**

పదవ తరగతి పరీక్షల సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలోని వివిధ పరీక్ష కేంద్రాల వద్ద పూర్తి స్థాయి బందోబస్తును తమ పోలీసు అధికారులు సిబ్బంది నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద 200 మీటర్ల వరకు ప్రజలు ఎవరు గుంపులు గుంపులుగా ఉండకుండా చూడాలని, పరీక్ష మొదలు నుండి పూర్తయి పేపర్లు రిటన్ వెళ్లే వరకు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఎస్పీ తెలిపారు.




# బహుజనుల రాజ్యాధికారమే మహాత్మ జ్యోతిరావు పూలే సంఘం లక్ష్యం...... వాకిటి ఆంజనేయులు

### మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు

**నారాయణపేట, మార్చి 21**

**(ప్రజా అక్షరం ప్రతినిధి ):**

నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలోని ఇన్స్పెక్షన్ బంగ్లాలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ సంఘం కార్యవర్గ సమావేశము మక్తల్ పట్టణ అధ్యక్షుడు గుంటి రఘు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వాకిటి ఆంజనేయులు ఈసరి శ్రవణ్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా బహుజనులు జనాభాలో సగమైనప్పటికీ ఐక్యత లోపం వల్ల రాజ్యాధికారాన్ని కోల్పోయాం, ఎందరో మహానుభావులు ఆ వైపు ప్రయాణం చేస్తూ వచ్చారు. అందులో మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేద్కర్, కాన్సిరాం, పి శివ శంకర్ మొదలైన వారి మార్గాన్ని అనుసరిస్తూ బహుజనుల అభ్యున్నతికి పాటుపడుదామని, రాజ్యాధికారం వైపు ప్రయాణం అవుదామని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసరి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ,ఎస్టీలు ఐక్యమత్యంగా ఉండి పోరాడితే తప్ప హక్కులు ప్రాప్తించవు అన్నారు. అగ్రవర్ణాల మాయలో పడి తమ ఉనికిని పోగొట్టుకొని కాంతిని పోగొట్టుకొని నిర్వీర్యమైపోతున్న బహుజనులారా మేల్కొండి అని పిలుపునిచ్చారు. పార్టీలు ఏవైనా మన లక్ష్యమే మనకు ముఖ్యము అనే విధంగా ఉండాల్సిన అవసరం ఉంది అని తెలిపారు. BC, SC, ST మైనారిటీలందరూ కలిసి రావాలని కోరారు. మక్తల్ పట్టణ అధ్యక్షుడు గుంటి రఘు మాట్లాడుతూ బహుజనలందరూ ఎన్నో పార్టీల లో తిరుగుతూ ఎన్నో జెండాలు మోసి అలసిపోయాం అందులో నేను కూడా ఒక్కడినని మహాత్మ జ్యోతిరావు పూలే సంఘం ద్వారా ఎంతో జ్ఞానాన్ని పొందానని ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంతలు ఆంజనేయులు నరసింహులు చంద్రశేఖర్ మంగలి రవి టింగిలి నరేష్ ప్రవీణ్ కుమార్ రామన్ గౌడ్ కురువ బాలు ఎల్లప్ప కురువ ఆంజనేయులు గుంతలి రమేష్ కుమ్మరి వెంకటేష్ సత్యారం ఆంజనేయులు ఆనంద్ గౌడ్ దండు అశోక్ భీమేష్ మంగలి వెంకటేష్ ఆనంద్ సాగర్ కృష్ణ హోటల్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ట్రంప్ దురహరంకారానికి ,మోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడుదాం

**భగత్ సింగ్ 94వ వర్ధంతి ని విస్తృతంగా నిర్వహించుదాం**

**పివైఎల్ యూ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కె. కాశీనాథ్, పిడియస్ యు జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ లు**

**నారాయణపేట, మార్చి 21**

**(ప్రజా అక్షరం ప్రతినిధి):**

ట్రంప్ దురహరంకారానికి ,మోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భగత్ సింగ్ , రాజ్ గురు , సుగుదేవ్ ల 94వ వర్ధంతి ని విస్తృతంగా నిర్వహించుదాం అని ( పివైఎల్ ) మాజీ రాష్ట్ర అధ్యక్షులు కె. కాశీనాథ్ , (పిడియస్ యూ ) జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం భగత్ సింగ్ నగర్ , భగత్ సింగ్ భవన్ (ML పార్టీ కార్యాలయం) లో ( పిడిఎస్ యు ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజగులు, సుఖదేవ్ ల జీవిత చరిత్ర మీద సదస్సు నిర్వహించడం జరిగింది. లికామ్రేడ్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సదస్సుకు ( పిడిఎస్ యు ) జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్ అధ్యక్షత వహించగా. (పి వై ఎల్ ) మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కె. కాశీనాథ్ , (పిడియస్ యు) జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ 200 సంవత్సరాలు భారతదేశాన్ని పరిపాలించిన బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన జాతీయ ఉద్యమంలో కామ్రేడ్ భగత్ సింగ్ ,రాజగురు ,సుఖదేవులు పాల్గొని ఉద్యమించిన పోరాటా పటిమ నేటి విద్యార్థి, యువకులకు మార్గదర్శకం కావాలన్నారు. కామ్రేడ్ భగత్ సింగ్ అతి చిన్న వయసులోనే దేశం కోసం ఆలోచించిన గొప్ప మేధావి అని నిరంతర అధ్యన ప్రియుడని ,ఒక మనిషిని మరొక మనిషి దోపిడీ చేయనటువంటి సమ సమాజం కావాలని కోరిన గొప్ప నాయకుడని వారన్నారు. దేశ స్వాతంత్రం కోసం 20 సంవత్సరాలకే ఉరికంబాన్ని ముద్దాడిన కర్తర్ సింగ్ శరభ ప్రేరణతో భగత్ సింగ్ బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నిర్వహించారు. జాతీయ ఉద్యమ నాయకుడు లాలా లజపతిరాయ్ ను బ్రిటిష్ పోలీస్ అధికారి స్కాట్ కొట్టిన దెబ్బలకు చనిపోవడంతో భగత్ సింగ్ ప్రత్యక్షంగా చూసి చలించిపోయి ప్రతీకారం తీర్చుకోవాలని నెల రోజుల్లోనే సాండర్స్ అనే పోలీస్ అధికారిని కాల్చి చంపిన చరిత్ర కారుడని వారు కొని ఆడారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో ఉద్యమకారులను అణచడానికి, కార్మిక విధానాలను కొల్లగొట్టడానికి సైమన్ కమిషన్ అనే చట్టాన్ని ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం తీసుకొస్తే దానికి వ్యతిరేకంగా ఢిల్లీ పార్లమెంటులో బాంబు విసిరేసి నిరసన తెలిపినందుకు కుట్ర కేసులు పెట్టి జైలుకు పంపిస్తే కామ్రేడ్ భగత్ సింగ్ జైల్లో కూడా 64 రోజులు ఖైదీల హక్కుల కోసం పోరాడరని అన్నారు. 1931 మార్చి 23 సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం కామ్రేడ్ భగత్ సింగ్ ,రాజగురు , సుఖదేవ్ లను ఉరితీసిందని, కామ్రేడ్ భగత్ సింగ్ ను ఉరి తీసే ముందు నీ చివరి కోరిక ఏమిటి అని అడిగితే ప్రపంచ కమ్యూనిస్టు నాయకుడు లేనిన్ జీవిత చరిత్రను అధ్యయనం చేస్తున్న పూర్తి కాలేదని సమయం ఇవ్వండి అని కోరినా వినకుండా బ్రిటిష్ ముష్కరులు ఉరితీసి చంపేశారని వారన్నారు .కామ్రేడ్ భగత్ సింగ్, రాజగురు, సుఖదేవువ్ కోరుకున్న సమ, సమాజ స్థాపన కోసం నేటి యువతీ , యువకులు , విద్యార్థులు వారి పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో (పి డి ఎస్ యు ) జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ , జిల్లా నాయకులు గణేష్ , నందిని , లక్ష్మి ,సురేష్ , సాగర్ , రాజు , గణేష్ , మహిపాల్ ,మహేష్, హార్శవర్ధన్ ,రాకేష్ ,జె.మల్లేష్ ,గణేష్ ,సుప్రియ ,నందిని ,కావేరి ,మంజుల ,మీనాక్షి , కవిత , రాహుల్ ,రమేష్ తోపాటు తదిదారులు పాల్గొన్నారు.







# ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ ?

ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్స్ యాప్స్ పెద్ద చర్చ మరియు నష్టపోయిన వారి గురించి తీవ్రమైన ఆందోళన జరుగుతుందని చెప్పవచ్చు. ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లో ఐటీ చట్టం 2000 ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ ప్రకారం బెట్టింగ్ నిర్వహించడం చట్టరీత్యా నేరం, శిక్షారహం, జరిమాన కూ డ విధించడం జరుగుతుంది. బెట్టింగ్ లోలక్షలు, కోట్ల రూపాయలు సామాన్య మధ్య ,తరగతి ముఖ్యంగా యువత పెట్టుబడులు పెట్టి నష్టపోయి ప్రాణాలు కూడా తీసుకున్న సందర్భాలు కోకోల్లు. బెట్టింగ్ ,గేమింగ్ క్యాసిన ,యాప్స్ కు వ్యతిరేకంగా ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్న వాటిని బ్యాన్ చేసిన ఫలితం మాత్రం శూన్యంగా ఓపిస్తుంది. దీనికి ముఖ్య కారణం యాప్స్ ను ప్రమోషన్ చేస్తున్న వారిలో ముఖ్యంగా సినిమా ఇండస్ట్రీస్ నటీనటులు సమాజంలో సెలబ్రిటీలుగా ఉన్నటువంటి ఇన్ఫ్లుయెన్సర్స్ ప్రచారం యువతను ప్రధానంగా డబ్బు అవసరం ఉన్న వారిని బెట్టింగ్ యాప్స్ ఉచ్చులోకి లాగుతుంది అనేకమంది డబ్బు పెట్టి నిండా మునిగిన వారే తప్ప సంపాదించిన వారు ఎవరూ లేరు. ఈ యాడ్స్ ప్రమోషన్స్ ముఖ్యంగా వాట్సాప్ మరియు సోషల్ మీడియా రూపంలో ఎక్కువగా జరుగుతున్నాయి వీటికి వెంటనే టిక్ టాక్ మాదిరిగా సోషల్ మీడియాలో నిషేధం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. అంతేకాకుండా సమాజంలో సినిమా పరిశ్రమకు చెందిన వ్యక్తులు ప్రజలపై వారి అభిమానం ఎంతగానో ప్రభావితం చేస్తారు. అలాంటి బాధ్యత గలవారు కేవలం ప్రచార యావతో ,పేరు, డబ్బులు ,వస్తాయన్న ఆశ, ఆలోచనతో ఏవి పడితే అవి ప్రమోట్ చేయడానికి బంద్ చేయడం నేర్చుకోవాలి. లేని పక్షంలో వారి అభిమానులే ఎక్కువగా నష్టపోయే అవకాశం ఉంది. అంతేకాకుండా డబ్బు సంపాదించాలని ఆలోచనతో డబ్బులనే పెట్టుబడిగా పెట్టడం ఈ యాప్స్ యొక్క ప్రాధాన్యత. ఈ ఆప్స్ ప్రమోటర్స్ పై, వాటి నిర్వాకుల ప్రతి ట్రాన్సాక్షన్ బ్యాంకు ఖాతా ద్వారానే జరుగుతుంది .ఆన్లైన్లో కావున వెంటనే సంబంధిత శాఖ అధికారులు శాఖ పరమైన నిగా పెట్టి బ్యాంకు స్టేట్మెంట్ ద్వారా వెంటనే వారిని గుర్తించి నష్టపోయిన వారికి న్యాయం చేకూర్చాలి.సినిమాలను సెన్సార్ బోర్డు ఏ విధంగా నియంత్రిస్తుందో ఇట్లాంటి నకిలీ ఆన్లైన్ బెట్టింగ్ యాప్ క్యాష్ ను ,గేమింగ్ యాప్లను ఆట కట్టించాలని తద్వారా స్మార్ట్ ఫోన్ పెరుగుతున్న టెక్నాలజీ పై ప్రజల్లో ఒక సదుద్దేశాన్ని కల్పించాలని మంచి కోసం టెక్నాలజీని ఉపయోగించాలని ఆన్లైన్ విధానాన్ని కొనసాగించాలని ఆశిద్దాం. అంతే కాకుండా ఈ బెట్టింగ్ యాప్ లపై సమాజంలో ఉన్న ప్రముఖంగా అన్ని రంగాలకు సంబంధించిన వ్యాపార, సినిమా,రాజకీయ రంగాలకు సంబంధించిన పెద్దల హస్తముందు అనేది బహిరంగ రహస్యమే .ఈ రంగాలకు సంబంధించిన వ్యక్తులు ప్రజల భవిష్యత్తును టెక్నాలజీని వాడుకొని ప్రశ్నార్థకం చేసేలా జీవితాలను ప్రభావితం చేస్తున్నాయని ప్రజల యొక్క ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీస్తున్నాయని చెప్పవచ్చు. బెట్టింగ్ యాప్స్ వల లో పడి ఎంతో మంది యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. అప్పుల ఊబిలో చిక్కి ఆత్మహత్యకు పాల్పడుతున్నారు ఈ యాప్స్ కు వ్యతిరేకంగా ప్రజలందరూ గట్టిగా గళం విప్పాల్సిందే అందులో ఎటువంటి సందేహం లేదు .అయితే యాప్స్ ప్రమోషన్ లో వ్యవహరిస్తున్న సినీ ప్రముఖులు నిర్వాహకులుగా ఉన్న రాజకీయ నాయకులు మరియు వ్యాపారవేత్తల యొక్క పై చట్టరీత్యా మరియు వారి సంస్థలపై కూడా నిషేధం చేయాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కు. ఈ ట్రాన్సాక్షన్స్ పూర్తిగా ఆన్లైన్ కావడం చేత బ్యాంకింగ్ వ్యవస్థ కూడా వీటిపై నిగా పెట్టి వినియోగదారులను చైతన్యల్సిందే బాధ్యత బ్యాంకులపై పోలీస్ శాఖ సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి విధిగా బాధ్యతగా గుర్తిరగాల్సిందే. అంతేకాకుండా యువత అత్యాశకు పోయి ఉన్న కాస్త డబ్బులు ఆటలు ఆడితేనే తెలియని యాప్స్ పై



పెట్టుబడి పెడితేనే డబల్ అవడం ఏమోగానీ ఉన్నది మాత్రం ఖాళీ అవడం ఖచ్చితం .కావున అంతఃకరణ శుద్ధితో చదువుకున్న చదువుతో ఉపాధి ఓ ఉద్యోగం చూసుకొని మంచి పద్ధతిలో కష్టపడి పని చేసుకుని బ్రతకడం నేర్చుకోవడమే పౌరుని బాధ్యత. బెట్టింగ్ గ యాప్స్ నిర్వాహకులు ప్రమోటర్స్ ఎవరైనా వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిందే. వ్యాసకర్త కూ నూరు శ్రీనివాస్ గౌడ్.

# ప్రమాదాల నుంచి ప్రజలను కాపాడడమే ప్రధాన లక్ష్యం.

## :- పూర్తిస్థాయిలో ప్రమాదాల నివారణకు చర్యలపై సమీక్ష
## :- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

**గోదావరిఖని మార్చి 21 (ప్రజా అక్షరం ప్రతినిధి):-**

శుక్రవారం రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోనీ జాతీయ రహదారి ఎన్ హెచ్ -63, ఎన్ హెచ్ -363 మరియు రాష్ట్ర రహదారి ఎస్ హెచ్ -1, ఎస్ హెచ్ -24, ఎస్ హెచ్ -08, ఇతర రోడ్ లలో 2022 నుండి 2024 వరకు జరిగిన ప్రమాదాల వివరాలు, చనిపోయిన వారికీ వివరాలు, ప్రమాదం గల కారణాలు, ప్రమాదాల నివారణ తీసుకొన్న చర్యలు, బ్లాక్ స్పాట్స్ గుర్తింపు, తదితర అంశాలపై ట్రాఫిక్ పోలీస్ మరియు సంబందింత పోలీస్ స్టేషన్ ల అధికారులతో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా "రోడ్డు సేఫ్టీ" సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. పోలీస్ అధికారులు వారి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరుగు ప్రాంతాలను, బ్లాక్ స్పాట్స్ ను పవర్ గూగుల్ మ్యాపింగ్ ద్వారా సీపీ కి వివరించడం జరిగింది.సిపి మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనర్ పరిధి మొదల నుంచి చివరి వరకు ప్రయాణించే వారికి ట్రాఫిక్, రోడ్డు సేఫ్టీ పై ఒక నమ్మకం,భరోసా కలగాలి అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని,బ్లాక్ స్పాట్ల వద్ద పోలీస్, ట్రాఫిక్ అధికారులు, ఇతర సంబందిత అధికారుల తో కలిసి స్పాట్స్ సందర్శించి ప్రమాదాలకు సంబందించిన కారణాలు గుర్తించాలి, నివారణ మార్గాలను గుర్తించి పరిష్కార మార్గాల ఏర్పాటుకు కృషి చేయాలి. రేడియం స్టికర్లతో కూడిన సూచికలను ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారుల పై అవసరమైన చోట వాహన వేగాన్ని నియంత్రించే స్పీడ్ బ్రేకర్స్ లను ఏర్పాటు చేయాలని,కెమెరాలు,లైట్లు, స్పీడ్ కెమెరాలు,జంక్షన్ ల వద్ద, పాదచారులు రోడ్డు దాటే దగ్గర జీబ్రా క్రాసింగ్,లైటింగ్,రోడ్డు రిఫ్లెక్టింగ్ లైట్లు ఏర్పాటు చేయాలని సిపి సూచించారు.మీ మీ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాలను సందర్శించాలి ప్రతి విషయం తెలుసుకోవాలి, ఇన్ఫర్మేషన్ వ్యవస్థను పటిష్టం చేయాలి.రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్ ఉండాలి.సిసి కెమెరాల ఏర్పాటు కు ప్రాముఖ్యత ఇవ్వాలి. నేర నియంత్రణలో ప్రధాన పాత్ర సీసీ కెమెరాలు పోషిస్తాయి.ప్రజలు రద్దీ ఉండే ప్రాంతాల్లో విసిబుల్ పోలీసింగ్ ఉండాలి.తద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ కాకుండా స్నాచింగ్,రాబరీ,గంజాయి అక్రమ రవాణాను మరియు ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నియంత్రించవచ్చు.డ్యూటీ సమయంలో సిబ్బంది మరియు అధికారులు స్వీయ రక్షణ పాటిస్తూ,జాగ్రత్తలు తీసుకోని విధులు నిర్వహించాలి అని





సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, రామగుండం ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఐటీసీ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, సీసీఆర్బీ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్, ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, సిసి హరీష్, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు





**మల్కాజిగిరి మార్చి 21 ప్రజా అక్షరం న్యూస్**

మాజీ ఎమ్మెల్యేమైనంపల్లి హనుమంతరావు కొంపల్లి లోని వారి నివాసంలో మల్కాజ్గిరి చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మల్కాజిగిరి కి చెందిన రవీందర్ కు 20,000 గౌతమ్ నగర్ చెందిన భాగ్యలక్ష్మి 60,000, ఎస్ కె బాషా 42,000, లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,లక్ష్మీకాంత్ రెడ్డి, రాందాస్ సంతోష్ ముదిరాజ్ వినోద్ యాదవ్ రామచందర్ సానాది శంకర్, మోహన్ రాజ్, షకీల్, చందు, తదితరులు పాల్గొన్నారు

# పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**రామన్నపేట మార్చి 21**

రామన్నపేట మండల ఎమ్మార్పీఎస్ - అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్- ( మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకున్నారు. %బాజ% రిజర్వేషన్ల వర్గీకరణ సభబే అని భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు మేరకు.. లితెలంగాణ ప్రభుత్వం నిండు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపినందుకు... వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరులకు నివాళి అర్పిస్తూ... మందకృష్ణ మాదిగ పోరాట పటిమను... ధీరత్వాన్ని... కీర్తిస్తూ తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ... రామన్నపేట మండల కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం దగ్గర... అణగారిన వర్గాల ఆశాజ్యోతి... వికలాంగుల భగవంతుడు... సబ్బండ వర్గాల ఆత్మబంధువు... మాదిగల మహాత్ముడు... అభినవ అంబేద్కర్... మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( ఎమ్మార్పీఎస్)- వ్యవస్థాపకులు శ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు చేయడం జరిగింది.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నకిరేకల్ ఇంచార్జి మేడి శంకర్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఈర్లపల్లి మల్లయ్య మండల ఇంచార్జి నల్లస్వామి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి ఎమ్మార్పీఎస్ సినియర్ నాయకులు మంటి




లింగస్వామి నోముల శంకర్ బొడ్డు శ్రీకాంత్ గాదె ఐలయ్య మేడి శంకరయ్య గాదె ఎల్లయ్య కర్రె శ్రీను కిష్టయ్య గ్యార నోముల కృష్ణ కె. నర్సింహ కె. ఎల్లేష్ పుట్టల నర్సింహా ఎన్ సంపత్ నోముల కృష్ణ మేడి రవీందర్ రమేష్ గురుకు సైదులు పాల్గొనటం జరిగింది

# బుచ్చన్న సేవలకు సివిల్ డిపార్ట్మెంట్ ఫిదా!!

## అవార్డు గ్రహీతకు అంగరంగ వైభవంగా సన్మానం

**గోదావరిఖని మార్చి 21 (ప్రజా అక్షరం ప్రతినిధి):-**

బుచ్చన్న సేవలకు సివిల్ డిపార్ట్మెంట్ ఫిదా అయినది. మార్చి 14న హైదరాబాద్ రవీంద్ర భారతిలో తార ఆర్ట్స్ అకాడమీ అందజేసిన సేవా పురస్కార్ అవార్డును స్వీకరించిన సింగరేణి ఆర్జీ వన్ సివిల్ డిపార్ట్మెంట్ ఉద్యోగి, స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రతినిధి కుందూరు బుచ్చయ్య సేవలను గుర్తు చేస్తూ శుక్రవారం ఉదయం సెక్టర్ 1 సివిల్ డిపార్ట్మెంట్ ఆఫీసులో ఎస్సీ వరప్రసాద్, దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఐఎన్టీయూసీ నాయకులు, బుచ్చయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధికారులు, కార్మిక నాయకులు, ఉద్యోగులు బుచ్చయ్య చేసిన సేవలను ఆకాశానికి ఎత్తి మరీ ప్రశంసించారు.కరోనా కష్టకాలంలో కుటుంబ సభ్యులే పట్టించుకోని ఆనాటి విపత్కర సమయంలో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సేవ చేయడం మానవతా హృదయపు గొప్పసేవకు తార్కాణమని, ఒకవైపు విధులకు హాజరవుతూ, మరోవైపు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తు, మాయదారి మహమ్మారి కరోనా వచ్చిన కుటుంబాలకు మనో ధైర్యాన్ని కలిగించిన కుందూరు బుచ్చయ్య సేవలు అమోఘమని పేర్కొన్నారు.రాబోవు రోజుల్లో విధుల్లో, సేవలో ఇతర రంగంలో గొప్ప పేరు తెచ్చుకొని మరిన్ని అవార్డులు, రివార్డులు సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కచ్చుకాయల సదానందం, గుండేటి శ్రీను, పూసాల శ్రీనివాస్, తుమ్మ రవి, మల్లేష్, తిరుపతి, రాజయ్య, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట, మార్చి 21 (ప్రజా అక్షరం ప్రతినిధి )**

నారాయణ పేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ (గ్రౌండ్ ) ఉన్నత పాఠశాలలో గల పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేసి పదో తరగతి పరీక్ష సరళని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె తొలి రోజు పరీక్షకు వచ్చిన విద్యార్థుల శాతం ఎంత అని పరీక్షా కేంద్రం సీ ఎస్ విశ్వనాథ్ ను అడిగగా వంద శాతం నమోదు ఉందని ఆయన కలెక్టర్ కు తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.



# "విద్యార్థులకు ఆశీస్సులు తెలిపిన సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ"

**గోదావరిఖని మార్చి 21 (ప్రజా అక్షరం ప్రతినిధి):-**

స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాల, సెక్టార్ -2 కు చెందిన 10వ తరగతి పరీక్షలకు హాజరైయ్యే విద్యార్థులను సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ జి. శ్రీనివాస్ కొత్తగూడెం నుండి విచ్చేసి స్వయంగా విద్యార్థులను వారి పరీక్షా కేంద్రాల్లో ప్రత్యేకంగా కలిసి పరీక్షలు బాగా రాసి 100%ఉత్తీర్ణత సాధించాలని ఆశీర్వదించారు.అలాగే పరీక్ష సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఒత్తిడికి గురికాకుండా పాటించవలసిన నియమాలను వివరించి విద్యార్థుల్లో మనోధైర్యాన్ని,ఆత్మవిశ్వాసాన్ని నింపారు. అలాగే సింగరేణి కాలరీస్ కంపెనీ సీ అండ్ ఎండీ బలరాం ఆశీస్సులు అందజేశారు. వారి వెంట పాఠశాల హెడ్మాస్టర్ బి.శ్రీనివాస్, తెలుగు ఉపాధ్యాయుని ఎ. శశికళ మరియు పూర్ణ చందర్ ఇతర ఉపాధ్యాయులు పరీక్షలు చక్కగా రాయాలని విద్యార్థులను దీవించారు.



# కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ ఆయకట్టుకు సాగునీరు విడుదల..

**దేవరకద్ర, మార్చి 21 (ప్రజా అక్షరం న్యూస్)**



మహబూబ్ నగర్ జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్ సాగర్ నుండి శుక్రవారం ఆయకట్టుకు నీటిని విడుదల చేశారు. గత కొన్ని నెలలుగా సాగునీటిని ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు విడుదల చేస్తున్నారు. అందులో భాగంగానే ఈ నీటిని ఆయకట్టుకు విడుదల చేశారు. దీంతో ప్రాజెక్టు కుడి,ఎడమ కాలువల ద్వారా సాగునీరు ఆయకట్టు వైపు పరుగులు తీసింది. ప్రాజెక్టు పూర్తి నీటి విలువ స్థోమత 32.5 ఫీట్లు. అయితే ఆయకట్టుకు గత కొన్ని నెలలుగా నీటిని విడుదల చేస్తుడటంతో ప్రాజెక్టులో శుక్రవారం సాయంత్రం నాటికి నీటిమట్టం 19 ఫీట్లకు తగ్గింది. ప్రాజెక్టు నుండి గత కొన్ని నెలలుగా ఆయకట్టుకు నీటిని విడుదల చేస్తుండటంతో రైతులు ముమ్మరంగా సేద్యం పనులు చేసుకుంటున్నారు.

# బడ్జెట్లో విద్యా రంగాన్ని విస్మరించినందుకు నిరసిస్తు బిఆర్ఎస్వి అసెంబ్లీ ముట్టడి

## నకిరేకల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు జెట్టి శివ ప్రసాద్ యాదవ్

**రామన్నపేట మార్చి 21**

విద్యను పాతాళానికి తొక్కుతున్న రేవంత్ రెడ్డి.అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేవలం 7.53 శాతమే అనగా 23108 కోట్ల బడ్జెట్ ను విద్యా రంగానికి కేటాయించడం వల్ల విద్య పట్ల ఎంత నిర్లక్ష్యంగా ఉందో ఈ కాంగ్రెస్ సర్కార్ మన ముందు కనబడుతుంది అని అన్నారు.ఇప్పటికే ఈ రాష్ట్రంలో దాదాపు 8,000 కోట్లు విద్యార్థులకు రావాల్సిన బకాయిలు అనగా స్కాలర్షిప్లు గాని ఫీజు రియంబర్స్మెంట్ గాని పెండింగ్లో ఉన్నాయి కానీ నిన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 23,108 కోట్లు మాత్రమే కేటాయించారు ఈ బడ్జెట్ ఫీజు రీయింబర్స్మెంట్ కూడా సరిపోని పరిస్థితి ఉన్నది.హామీలు మాత్రం గంపేడిచ్చి బడ్జెట్ మాత్రం అరకొర కేటాయించి విద్యా వ్యవస్థను అందా:పాతాళానికి తొక్కడం దుర్మార్గం అని అన్నారు.ప్రతి విద్యార్థికీ 5 లక్షల విద్య భరోసా కార్డుకు బడ్జెట్లో సున్నా కేటాయింపులు.ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఊసే లేదు.. ప్రతి మండలానికి ఒకటి అని చెప్పి నేడు నియోజకవర్గానికి ఒకటి ఇంటర్నేషనల్ స్కూల్ ఇస్తామని అనడం దానికి బడ్జెట్ కేటాయించకపోవడం దుర్మార్గం.ప్రతి మండలానికి ఎస్సీ ఎస్టీ రెసిడెన్షియల్ స్కూలు ఏర్పాటు మోసం.ప్రతి మండలంలో నవోదయ విద్యాలయంతో పాటు సమానంగా బీసీలకు ఒక కొత్త గురుకులం అని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్ కు సిగ్గు చేటు అని అన్నారు.ప్రతి మండల కేంద్రంలో హైస్కూల్ ఇంటర్ కాలేజీ మరియు ప్రతి నియోజకవర్గంలో ఒక డిగ్రీ కాలేజీ అదేవిధంగా జిల్లా కేంద్రంలో పీజీ కాలేజీ లను నిర్మిస్తామని చెప్పినారు కానీ బడ్జెట్ మాత్రం సున్నా కేటాయించారు ఎలా సాధ్యమవుతుంది? 3 లక్షల వార్షిక ఆదాయం లోపు ఉన్నవారికి బీసీలకు మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ ఇస్తామని చెప్పి మోసం. ఉన్నత చదువులు చదివే వారికి పది లక్షల వరకు రుణాలు



ఇస్తామని చెప్పడం మోసం ఉద్యమంలో చనిపోయిన విద్యార్థి అమరులకు 25వేల పింఛన్ హామీ పచ్చి మోసం.18 ఏళ్ల పైబడి చదువుకునే విద్యార్థినిలకు ఎలక్ట్రిక్ స్కూటీస్ ఇస్తామని చెప్పడం దుర్మార్గం.అదేవిధంగా ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు 10 పాస్ అయితే 10000, ఇంటర్ పాస్ అయితే 15000, డిగ్రీ పాసైతే 25000, పీజీ పాస్ అయితే ఒక లక్ష, పిహెచ్డి ఎంఫిల్ పాస్ అయితే ఐదు లక్షలు ఇస్తా అని చెప్పడం పచ్చి మోసం.యూనివర్సిటీలో చదువుకునే వారికి 10000 వేల ఫెలోషిఫ్ హామీ సున్న.విదేశీ యూనివర్సిటీలో చదువుకునే ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఆర్థిక సాయం సున్నా.ఫీజు రియాంబర్స్మెంట్ ఇంతవరకు ఇవ్వలేదు దాదాపు 8 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ ఈ రాష్ట్రంలో పెండింగ్లో ఉంది. వీటన్నిటికీ బడ్జెట్ కేటాయించకుండా విద్యారంగాన్ని అతలాకుతలం చేసినటువంటి మూర?త్వపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీను రాష్ట్ర నాయకులు కుర్వ పల్లయ్య,తదితరులు పాల్గొన్నారు

# ఢిల్లీకి చేరుకున్న ఆ నలుగురు అక్క చెల్లెళ్లు

## బి. రూప, బి. దీప, బి. శిల్ప ,బి. పుష్ప లు

### జాతీయస్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ మహిళల ఖో ఖో పోటీలో ఆడనున్న అక్క చెల్లెళ్లు

**నారాయణపేట, మార్చి 21 (ప్రజా అక్షరం ప్రతినిధి ):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో గత జనవరి 23, 24 తేదీలలో సికింద్రాబాద్ జిమా?నా గ్రౌండ్లో జరిగిన ఆలిండియా సివిల్ సర్వీసెస్ మహిళల రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలో అసమాన ప్రతిభ కనబరిచి ఎంపికైన నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణానికి చెందిన ఆ నలుగురు అక్క చెల్లెల్లు బి. రూప, బి. దీప, బి. శిల్ప ,బి. పుష్ప లు జాతీయస్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ మహిళల ఖో ఖో పోటీలలో తెలంగాణ జట్టు నుండి ఆడేందుకై ఢిల్లీకి చేరుకున్నారు. వీరు ఈనెల 21 నుండి 24 వరకు న్యూఢిల్లీలో జరుగు జాతీయ స్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ మహిళల ఖో ఖో పోటీలలో పాల్గొన నున్న ఈ మక్తల్ ఆణిముత్యాలు జాతీయ స్థాయిలో చక్కగా రాణించాలని మక్తల్ ప్రాంత క్రీడాభిమానులు, రాజకీయ నాయకులు, ప్రజలు అందరూ ఆకాంక్షిస్తున్నారు.



# భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట, మార్చి 21 (ప్రజా అక్షరం ప్రతినిధి ):**

మక్తల్ -రాయణ పేట- కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియ మరింత వేగ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో కలెక్టర్ రెవెన్యూ, నీటి పారుదల శాఖ, మున్సిపల్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మక్తల్- నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా ఉట్కూర్ మండలం లోని దంతెన్ పల్లి గ్రామం లో భూసేకరణ కు నోటిఫికేషన్ జారీ చేయాలని సూచించారు. అలాగే కోస్గి పట్టణంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులపై కలెక్టర్ చర్చించారు. 22 మంది వేసిన రిట్ పిటిషన్ల పై న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని కోర్టు ఆదేశాల మేరకు పిటిషనర్ల కు పరిష్కారం చూపాలని కలెక్టర్ తెలిపారు. మక్తల్- నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణ పనులు, కోస్గి రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలం, ఆర్డీఓ రామచంద్ర నాయక్, ఆర్ అండ్ బీ డీఈ రాములు, కోస్గి తహసిల్దార్ బక్క శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ నాగ రాజు, తదితరులున్నారు.





# దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పరామర్శ..

**దేవరకద్ర, మార్చి 21**

**(ప్రజా అక్షరం న్యూస్)**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి శుక్రవారం ఆయా మృతుల కుటుంబాలతో పాటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని భూత్పూర్ మండలంలో మృతి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు శివ తల్లి గత 15 రోజుల క్రితం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల ఆ గ్రామానికి వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే గ్రామంలో శ్యామ్ కుమారుడు కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు కూడా మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. నరసింహులు తండ్రి గత కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను కూడా మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. భూత్పూర్ మండలం కరివేనలో బోయ బుచ్చన్న గత వారం రోజుల క్రితం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల శుక్రవారం ఆ గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే మహబూబ్ నగర్ లోని శ్రీకృష్ణ న్యూరో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దేవరకద్ర నియోజకవర్గానికి చెందిన పలువురు బాధితులను మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి శుక్రవారం పురామర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నచింతకుంట మండలం ఎదులాపూర్ గ్రామానికి చెందిన శివ గౌడ్ భార్య నందిని బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతూ ఆసుపత్రిలో పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆసుపత్రికి వెళ్లి బాధితురాలు పరామర్శించారు. అలాగే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దేవరకద్ర మండల కేంద్రానికి చెందిన నరేంద్ర గౌడ్




ను కూడా మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. గద్దె గూడెం గ్రామానికి చెందిన తూర్పు మల్లేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నారు. ఆయనను కూడా మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యుడ్ని కలిసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే వెంటా దేవరకద్ర కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు భాస్కర్ రెడ్డితోపాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# అంబేద్కర్ ఆశయ సాధన కోసమే

# ఒకే దేశం.. ఒకే ఎన్నిక




## జెమిలి ఎన్నికలతో దేశం మరింత అభివృద్ధి

## అభివృద్ధికి వ్యతిరేకంగా కాంగ్రెస్ విధానాలు

## బిజెపి జిల్లా నాయకులు పాశం భాస్కర్ స్పష్టీకరణ

**రాజాపేట, మార్చి 21**

**(ప్రజా అక్షరం):-**

రాజపేట మండల కేంద్రం లోని గెస్ట్ హౌస్ లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ కార్యక్రమం యొక్క కార్యశాల ఏర్పాటు శుక్రవారం చేశారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా జిల్లా నాయకులు పాశం భాస్కర్ పాల్గొని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జమిలి ఎన్నికల అభిప్రాయ సేకరణ కోసం మాజీ రాష్ట్రపతి రాం నాధ్ కోవిధ్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జమిలి ఎన్నికలతో దేశం మరింత అభివృద్ధి పదంలో ముందుకు పోతుంది అని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశ అనుకూల కార్యక్రమాలకు ఎప్పుడు వ్యతిరేకంగా ఉంటుంది అన్నారు. అంబేద్కర్ కూడా జమిలి ఎన్నికలతోనే దేశం అభివృద్ధి చెందుతుంది అని విశ్వసించే వారు అని అన్నారు. దేశ స్వాతంత్రం తర్వాత జరిగిన ఎన్నికలు జమిలి పద్ధతి లోనే జరిగేవి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క అధికార దాహం తో ఆ జమిలి వ్యవస్థను విచ్చినం చేసారని తెలిపారు. పార్టీలకి అతీతంగా జమిలి ఎన్నికల పైన ఉన్న సందేహాలు నివృతం చేయాలని సూచించారు. వన్ నేషన్ వన్ ఎలెక్షన్ తో దేశం ఆర్థిక పురోగతిని సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్ అధ్యక్షతన జరగగా మేకల రమేష్ మాట్లాడారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల కన్వీనర్ చాపురం శ్రీశైలం, మండల ప్రధాన కార్యదర్శి గాండ్ల నరసింగరావు, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి , బిజెపి ఎస్టి సెల్ రాష్ట్ర నాయకులు బుక్యా శ్రీను నాయక్ , జిల్లా కౌన్సిల్ మెంబర్ పుట్ట వీరయ్య దాచేపల్లి శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా నాయకులు బూరుగు శేఖర్ రెడ్డి, రాజం నగేష్ యాదవ్ ,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మెండు భగవాన్ రెడ్డి, మండల బీసీ మోర్చా అధ్యక్షులు కాకళ్ల నవీన్, బీజేవైఎం మండల అధ్యక్షులు మార్క శివ, దిడ్డి సత్యనారాయణ, చిగుళ్ల బీరప్ప, జెన్నె సిద్ధులు, బిమాగాని శివ, బూరుగు వెంకట్, దండే సంపత్, రంగ నరేష్ గౌడ్, సంగెం వేణు, ఐరేని శ్రీధర్, పోచంగల్ల బాబు, ఉప్పరీ మల్లేశం, కోయ ఉపేందర్, బొమ్మగాని రవికుమార్, పిట్టల పోషయ్య, తదితరులు పాల్గొన్నారు. టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి ఇటీవల బీజేపీలో చేరగా ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు.

# 26న ఢిల్లీ లో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయండి: గ్యార శేఖర్

**చిట్యాల, ప్రజా అక్షరం ప్రతినిధి, మార్చి 21:**

చిట్యాల మున్సిపల్ కేంద్రంలోని మహనీయుల విగ్రహాల చౌరస్తా వద్ద శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా సంఘం ఆధ్వర్యంలో కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించాలని , ఈనెల 26 న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఆ సంఘం సహాయ కార్యదర్శి గ్యార శేఖర్ ఆధ్వర్యంలో గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోను భారత కరెన్సీ పై ముద్రించాలని జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జేరిపోతుల పరశురాం నాయకత్వంలో దేశంలోని 29 రాష్ట్రాల నుండి అంబేద్కర్ వాదులు, మేధావులు, విద్యావంతులు, కళాకారులు అధిక సంఖ్యలో హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు, ఈ సందర్భంగా జంతర్ మంతర్ వద్ద జరిగే మహాధర్నాలో పార్లమెంట్ సభ్యులు రాజ్యసభ సభ్యులు హాజరవుతున్నట్లు తెలిపారు. బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న ఆధ్వర్యంలో జరిగే ధూంధాం కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని ధూమ్ ధాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కాంగ్రెస్ నాయకులు జిట్ట స్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు దాసరి నరసింహ, ఏకలవ్య సంఘం నాయకులు కోనేటి ఎల్లయ్య, మైనారిటీ నాయకులు అజారుద్దీన్, బహుజన కళాకారుడు, గాయకుడు గాదె ఎల్లేష్ , జిట్ట మల్లేష్, సైదులు, పాల రమేష్, బొలుగురి సైదులు, జిట్ట శేఖర్, అన్వర్, గండమల్ల శంకర్, ఎండి పాషా, అవురండి సోములు తదితరులు పాల్గొన్నారు.



## పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన ఫ్లయింగ్ స్క్వాడ్ నాగవర్ధన్ రెడ్డి బృందం

**రాజాపేట, మార్చి 21(ప్రజా అక్షరం):-**

రాజపేట మండలంలోని మూడు ఎస్ఎస్సి పరీక్షా కేంద్రాలను మొదటిరోజు శుక్రవారం తెలుగు పరీక్ష సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్ నాగవర్ధన్ రెడ్డి బృందం ఆకస్మికంగా సందర్శించారు. నిర్వాహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రాజపేట ఎస్సై అనిల్ కుమార్ రఘునాథపురం రాజపేటలోని పరీక్షా కేంద్రాల పరిసరాలను పోలీసు బృందంతో కలిసి పరిశీలించారు. పరీక్షల సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని గుర్తు చేశారు. ఓడు పరీక్షా కేంద్రాలలో ఇద్దరు బాలికలు గైర్హాజరైనట్లు ఎంఈఓ చందా రమేష్ తెలిపారు. అందులో ఒకరు ఇటీవల మృతి చెందాగా, మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పరీక్ష రాసేందుకు సెంటర్ లోకి వెళుతున్న సమయంలో ప్రతి విద్యార్థిని ఎంఈఓ చందా రమేష్ బృందం చెక్ చేశారు.




## దివ్యాంగులకు ఉచిత ఉపకరణాలు పంపిణీ

**రాజాపేట, మార్చి 21(ప్రజా అక్షరం):-**

రాజపేట మండల కేంద్రంలోని ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగులకు ఉచిత ఉపకారణాలను భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. శుక్రవారం ఐ. ఈ. ఆర్. టి. సంధ్యారాణి వివరాలు చెప్పారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా విద్యాధికారిలు యివ్వగా సహిత విద్యా కోఆర్డినేటర్ పెసరు లింగారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. నడవలేని పిల్లలకి కాలిపర్స్ రోలేటర్స్ ట్రై సైకిల్ ఇతరులకు బ్రెయిలీ కిట్టులను అందజేసినట్లు వివరించారు. కార్యక్రమానికి దివ్యాంగ విద్యార్థులు తల్లిదండ్రులు బోధిస్తున్న ఇంక్రీజ్ ఎడ్యుకేషనల్ రిసోర్స్ పర్సన్స్ హాజరైనట్లు చెప్పారు. కలెక్టర్ చేతుల మీదుగా పరికరాలు అందుకోవడం సంతోషంగా ఉందని పిల్లల తల్లిదండ్రులు కృతజ్ఞతలు చెప్పారు.




## హర్యానా రాష్ట్రంలో ఛాంపియన్షిప్ సాధించిన డిఈ రూప్లా నాయక్.

### అభినందించి సత్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**రాజాపేట, మార్చి 21(ప్రజా అక్షరం):-**

ఇరిగేషన్ డి. ఈ. రూప్లా నాయక్ హర్యానా రాష్ట్రంలో ఛాంపియన్షిప్ సాధించి ప్రత్యేకంగా గుర్తింపు సాధించడంతో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు. ఇరిగేషన్ డి.ఈ రూప్లా నాయక్ 2 మెడల్స్ ను సాధించినట్లు చెప్పారు. ఐదు కిలోమీటర్ల విభాగంలో బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డుతో, 1500 మీటర్ల పరుగు పందెంలో మాస్టర్ గేమ్స్ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఛాంపియన్షిప్ 2025 ను దక్కించుకొని గోల్డ్, సిల్వర్ మెడల్ లను కూడా పొందినట్లు చెప్పారు. ఏఐసిఎస్ అథ్లెటిస్ స్టేట్ ఛాంపియన్షిప్ ను రూప్లా నాయక్ సాధించినట్లు వివరిస్తూ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రాజపేట పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఇంజ నరేష్ కుమార్ తదితరులున్నారు.



## గోటి తలంబ్రాలను పంపిణి చేసిన సిఐ సైదా

### రామకోటి రామరాజు ఆధ్యాత్మిక కృషి అమోఘం

### భద్రాచల తలంబ్రాల్లో పాల్గొనడం సంతోషదాయకం

**గజ్వేల్ మార్చి 21(ప్రజా అక్షరం):-**

శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ నిర్వహిస్తున్నటువంటి భద్రాచల సీతారాముల కల్యానానికి అందించే గోటి తలంబ్రాలు శుక్రవారం నాడు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు సిఐ సైదా కి అందజేయగా సిఐ చేతుల మీదుగా పోలీస్ డిపార్ట్మెంట్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామకోటి రామరాజు ఆధ్యాత్మిక కృషి, పట్టుదల అమోఘం అన్నారు. గోటితో వడ్లను వలిచి అందించే అద్భుత కార్యక్రమానికి శ్రీకారం చుట్టి రామభక్తిని చాటుకున్న రామకోటి రామరాజు అభినందనీయం అన్నారు.




## రామకోటి సంస్థ పిలుపు మేరకు

### మరుమామల గ్రామంలో కోటి తలంబ్రాల దీక్ష

### గజ్వేల్ కేంద్రంగా తెలంగాణ వ్యాప్తంగా పాల్గొంటున్న భక్తులు

### శ్రీరామదూత భజన మండలి, ప్రసన్నాంజనేయ భజన మండలీలు

**మద్దూర్ మార్చి 21(ప్రజా అక్షరం):-**

గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి తలంబ్రాల దీక్ష గ్రామ, గ్రామాన జరుగుతుంది. శుక్రవారం నాడు సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం మార్మాముల గ్రామంలో శ్రీరామదూత భజన మండలి, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి భజన మండలి ఆధ్వర్యంలో కోటి తలంబ్రాల దీక్ష ఘనంగా జరిగింది. భక్తులందరు రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి వారిలో ఉన్న రామభక్తిని చాటుకున్నారు. మొదటి సారిగా మా గ్రామానికి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు ద్వారా భద్రాచల రామయ్య కళ్యాణంలో మాచే ఓలిచిన తలంబ్రాలు అక్కడ అందించడం మా గ్రామస్తుల అదృష్టం అని భక్తులు కొనియాడారు.



## వికలాంగులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలి

### -కొణిదెల నరేష్

**యాదగిరిగుట్ట మార్చి 21 (ప్రజా అక్షరం):-**

యాదగిరిగుట్ట వైటిడి దేవస్థానంలో ఏర్పాటు చేయబోయే బోర్డు డైరెక్టర్ నియామకంలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కొణిదెల నరేష్ కోరారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా వికలాంగుల విభాగం అధ్యక్షులు కొణిదెల నరేష్ మాట్లాడుతూ దేవస్థానం బోర్డు నియామకంలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగుల హక్కుల మండల అధ్యక్షుడు ఇప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

**తుర్కపల్లి మార్చి 21 ప్రజా అక్షరం న్యూస్**

పదవ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభమైనాయి. తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 177 మంది విద్యార్థులకు గాను 177 మంది. రాంపూర్ తండాలోని తెలంగాణ మోడల్ స్కూల్లో 205 మంది విద్యార్థులకు 204 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ మాలతి తెలిపారు. పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగిసాయని తెలిపారు




## హిందీ ఏ భాషకూ పోటీ కాదు.. రాజకీయంగా లబ్ధి పొందేందుకే భాషా వివాదం: అమిత్ షా

భాష పేరిట ఇప్పటికే దేశంలో చాలా విభజన వచ్చిందన్న అమిత్ షా ఇకపై ఎంత మాత్రం అలా జరగనివ్వబోమన్న అమిత్ షా తమిళనాడులో బీజేపీ అధికారంలోకి వస్తే తమిళంలో మెడికల్, ఇంజీనీరింగ్ విద్య అందిస్తామని హామీహిందీ ఏ భాషకూ పోటీ కాదని, అది అన్ని భాషలకూ సోదర భాష అని కేంద్ర మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రాజకీయంగా లబ్ధి పొందేందుకు, అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే కొన్ని పార్టీలు భాషా అంశాన్ని తెరపైకి తెస్తున్నాయని ఆయన ఆరోపించారు. భాష పేరిట దేశంలో ఇదివరకే చాలా విభజన జరిగిందని, ఇకపై ఎంతమాత్రం అలా జరగనివ్వబోమని ఆయన అన్నారు. రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ, కొన్ని రాజకీయ పార్టీలు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం భాషను వివాదాస్పదం చేస్తున్నాయని మండిపడ్డారు. భాష పేరుతో వారు తమ అవినీతిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలోని అన్ని భాషలూ భారత్‌కు ఒక నిధి వంటివని ఆయన అభివర్ణించారు. భాష పేరిట విభజన తీసుకువచ్చేందుకు చేసే ప్రయత్నాలు ఏవీ సఫలం కావని అమిత్ షా పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం రాజ్యభాషా విభాగాన్ని ఏర్పాటు చేసిందని ఆయన గుర్తు చేశారు. తెలుగు, తమిళం, పంజాబీ, అస్సామీ వంటి అన్ని భాషలకూ ప్రాచుర్యం కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. దక్షిణాది భాషలకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకమని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగైతే తాను గుజరాత్ నుండి, నిర్మలా సీతారామన్ తమిళనాడు నుండి ప్రభుత్వంలో మంత్రులుగా ఎలా వ్యవహరిస్తున్నామని ఆయన ప్రశ్నించారు. ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో అందించాలని తమిళనాడు ప్రభుత్వాన్ని రెండేళ్లుగా కోరుతున్నామని, కానీ ఆ దిశగా అడుగులు పడటం లేదని ఆయన విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే మెడికల్, ఇంజినీరింగ్ విద్యను తమిళంలో అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని పి, హెచ్ సి ముందు ధర్నా..

**చిట్యాల, ప్రజా అక్షరం ప్రతినిధి, మార్చి 21:**

చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల (పి. హెచ్.సి) ముందు శుక్రవారం ఆశా వర్కర్లు తమ సమస్యల పరిష్కారం కోసం (సిఐటీయు) యూనియన్ ఆధ్వర్యంలో ప్లే కార్డులతో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు గంగుల జయమ్మ పాల్గొని మాట్లాడుతూ, ఆశా వర్కర్లకు ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలోనే 18 వేల ఫిక్స్ డు వేతనం నిర్ణయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆశా వర్కర్ల లెప్రసీ పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని, ఆశా వర్కర్లకు పని భద్రత కల్పించాలని, ఈఎస్ఐ వైద్య కార్డులు మంజూరు చేయాలని, ఆశా కుటుంబ సభ్యులకు వైద్య మరియు భీమ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ ధర్నా కు బిజెపి జిల్లా నాయకులు చికిలమెట్ల అశోక్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ మండల నాయకులు పోశబోయిన సైదమ్మ,పుష్పలత,బాగ్యమ్మ, లక్ష్మి, రేణుక,నీరజ,సైదమ్మ, కవిత, గీత తదితరులు పాల్గొన్నారు.




## పాలమూరుకు మరో బైపాస్ రోడ్డు అవసరం..

### -కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి కి ఎంపీ, ఎమ్మెల్యే వినతి..

**దేవరకద్ర, మార్చి 21 (ప్రజా అక్షరం న్యూస్)**

మహబూబ్ నగర్ పట్టణానికి మరో బైపాస్ రోడ్డు ఎంతో అవసరమని ఢిల్లీలో గురువారం కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ ఘడ్కరిని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్ నగర్ పట్టణం నడిబొడ్డున అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభమవుతుందన్నారు. కావున భారీ వాహనాలతో ట్రాఫిక్ సమస్య తలెత్తే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా ఎన్నో నూతన విద్యాసంస్థలు, యూనివర్సిటీలు కూడా జిల్లా కేంద్రంలో ఏర్పాటు కాబోతున్నాయన్నారు. 2 నేషనల్ హైవేలు జిల్లా గుండా వెళ్తున్నాయని వారు కేంద్రమంత్రి కి వివరించారు. మరో బైపాస్ రోడ్డు ఏర్పాటు చేస్తే వ్యవసాయ ఉత్పత్తుల రవాణా పరిసర ప్రాంత గ్రామాలనుంచి ప్రజల రాకపోకల తాకిడి ఇటు హైదరాబాద్, అటు కర్ణాటక, రాయచూర్ ల మధ్య జరుగుతున్న రవాణాకు సులభతరంగా అవుతుందన్నారు. అలాగే పారిశ్రామిక అభివృద్ధికి ఉపయుక్తంగా ఉంటుందని మంత్రికి తెలిపారు. దీంతో ఈ విషయంలో మంత్రి సానుకూలంగా స్పందించి సాధ్యమైనంతవరకు ఈ సమస్యను త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.



## చిట్యాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త మృతి

**చిట్యాల, ప్రజా అక్షరం ప్రతినిధి, మార్చి 21:**

చిట్యాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త, మైనార్టీ సెల్ నాయకుడు ఎస్.కె ఉస్మాన్(56) అనారోగ్యంతో చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మరణించాడు. శుక్రవారం ఆయన పార్థివ దేహానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఉస్మాన్ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని దేవదాసు సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎస్ కే ముబీన్, బోడ శ్రీనివాస్, ఎస్కే ఇబ్రహీం, ఎస్.కె జావిద్, ఎస్కే ఫరీద్, ఎస్కె షానూరు, ఎస్కే షరీఫ్, ఎస్ కే లతీఫ్ మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## భగవంతుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీ హంసవాయిని విద్యార్థులు

### పుష్పగుచ్ఛాలు అందిస్తూ ఆల్ ది బెస్ట్ చెప్పిన 8, 9వ తరగతి విద్యార్థులు

నారాయణపేట, మార్చి 21 (ప్రజా అక్షరం ప్రతినిధి ):




జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు శుక్రవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైన విషయం విధితమే. కాగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ హంసవాయిని విద్యార్థులు కొత్త వరవడికి శ్రీకారం చుట్టారు. భగవంతునికి భక్తునికి అనుసంధానమైనది సువాసన వెదజల్లే అగరబత్తి ఎలా అవుతుందో తాము చిన్నప్పటినుండి పదవ తరగతి వరకు చదువుకున్న తరగతిలో మొదటి మెట్టు అయిన టెన్త్ బోర్డు ఎగ్జామ్స్ చెక్కగా రాయాలన్న తలంపుతో శుక్రవారం ఉదయాన్నే విద్యార్థులు తలంటు పోసుకొని ఆ భగవంతుని సన్నిధిలో స్వామి వారి పాదాల చెంతన తాము రాయబోయే పరీక్ష హాల్ టికెట్ ను ఉంచి భగవంతుడా నా కోరిక నెరవేరే విధంగా నేను చక్కగా పరీక్షలు రాసే విధంగా నాకు ఆత్మ బలాన్ని, ఆ సరస్వతి మాత కటాక్షాన్ని కలిగించుగాక అంటూ వేడుకొని పరీక్షలకు సంసిద్ధమయ్యారు నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ హంసవాయిని పాఠశాల విద్యార్థులు. భగవంతుని ఆశీర్వాదాలు పొందడంతోటే సరిపోక తమ అన్నలు, అక్కలు పరీక్షలు మంచిగా రాయాలంటూ వారి కొరకు మేము సైతం ఆ భగవంతున్ని వేడుకుంటామన్న తలంపుతో అదే పాఠశాలకు చెందిన 8,9 తరగతి విద్యార్థులు ఆ భగవంతుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ పదవ తరగతి పరీక్షలకు వెళ్లే అక్కలకు, అన్నలకు పువ్వుల ను అందిస్తూ ఆల్ ది బెస్ట్ చెప్పి చక్కగా పరీక్షలు రాయాలని తెలియజేశారు. అదేవిధంగా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పాద నమస్కారం చేశారు. ఈ విధంగా ఆ విద్యార్థులు భగవంతుని, తల్లిదండ్రుల, తమ్ముడు చెల్లె ళ్ల ఆశయాలను పునికి పుచ్చుకొని పరీక్షలకు బయలుదేరారు శ్రీ హంసవాయిని విద్యార్థులు.

## స్వీట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో షీ-టీం అవగాహన సదస్సు..

దేవరకద్ర, మార్చి 21 (ప్రజా అక్షరం న్యూస్)

దేవరకద్ర మండలం చౌదర్ పల్లి స్వీట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం షీ-టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఎస్ ఒ నాగన్న, షీ-టీం ఎస్ ఐ వనజ లతోపాటు ట్రైనింగ్ ఎస్ ఐ కృష్ణా జి ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్, జయంతి ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, కళాశాల షీ-టీం డాక్టర్ సుధాకర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు ప్రసంగిస్తూ మహిళలకు షీ-టీం అండగా ఉంటుందన్నారు. వారి భద్రతే షీ-టీం ముఖ్య ఉద్దేశం అన్నారు. విద్యార్థులు బాగా చదివి విద్యారంగంలో రాణించాలని వారు సూచించారు. ఈ సదస్సుకు ఆయా విభాగాల హెచ్ ఓ డి లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## నాణ్యత ప్రమాణాలు పాటించని స్వీట్ హౌస్ షాపులకి జరిమానా

:- గోదావరిఖని మార్చి 20 (ప్రజా అక్షరం ప్రతినిధి):-

పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి నేతృత్వంలో రామగుండం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం అధికారులు శుక్రవారం నగరంలోని బేకరీలు,స్వీట్ షాపులలో తనిఖీలు నిర్వహించారు.నాణ్యతా లోపంతో ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయిస్తున్న ఒక బేకరీ,మరొక స్వీట్ షాపు నుండి రూ 20,000/- జరిమానాగా వసూలు చేశారు.అలాగే మరో బేకరీ నుంచి నిషేధిత ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకున్నారు.నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయి%శీ%చినా,నిషేధిత ప్లాస్టిక్ సంచులు వినియోగించినా చట్ట ప్రకార%శీ% చర్యలు తీసుకోవడం జరుగుతుందని నిర్వాహకులను హెచ్చరించారు.ఈ తనిఖీలలో సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్,ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## పదో తరగతి విద్యార్థులకు ఆశీస్సులు తెలిపిన బత్తుల అంజి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 21(ప్రజా అక్షరం)



: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతోన్న నేపథ్యంలో పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులకు ములకలపల్లి మండల మాజీ జెడ్పిటీసీ, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి తన ఆశీస్సులు తెలిపారు. పరీక్షలు ఆత్మవిశ్వాసంతో రాయాలని కష్టపడి చదివిన దాన్ని శ్రద్ధతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని, పరీక్ష కేంద్రానికి సూచించిన సమయంలోపునే వెళ్ళాలని కోరారు. ఎలాంటి భాందోళనలకు లోను కాకుండా పరీక్షలు రాయాలని విద్యార్థుల భవిష్యత్తుకి పదో తరగతి పునాది లాంటిదన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను ప్రణాళికాయుతంగా చదివి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని ఇక్కడ మెరుగైన ఫలితాలు సాధిస్తేనే భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయికి చేరుకుంటారని తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు. ఎటువంటి ఒత్తిడికి గురి కాకుండా సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. హాల్‌టికెట్ తీసుకెళ్లడం మార్చిపోవద్దని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ఎండల తీవ్రత పెరిగిపోవడంతో పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు సరైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఉపాధ్యాయుల సహాయంతో పాత ప్రశ్నా పత్రాలను సాధన చేస్తే గతంలో ప్రశ్నలు ఏ విధంగా ఇచ్చేవారో తెలుస్తుందని దీనివలన పరీక్షలంటే భయం పోతుందని తెలిపారు. రోజుకి ఎన్ని పాఠాలు చదవాలో నిర్దేశించుకుంటునే మంచి ఫలితాలు వస్తాయని, ఏకధాటిగా చదవకుండా ప్రతి గంటకు 5 నుంచి 10 నిమిషాలు విరామం తీసుకుంటే శరీరానికి విశ్రాంతి, ఏకాగ్రత పెరుగుతుందని సూచించారు. చదివిన అంశాలను తోటి స్నేహితులతో చర్చిస్తే గుర్తుండిపోతాయని, పదో తరగతి విద్యార్థులు భవిష్యత్ లక్ష్యాలను సరిగ్గా ఎంచుకుని నిబద్ధతతో గమ్యాలను చేరుకోవాలని మంచి గ్రేడ్లు సాధించి పాఠశాలకు, కన్న తల్లి దండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన ఎస్.ఎన్.డి.పి అధికారులు.

మల్కాజిగిరి మార్చి 21 ప్రజా అక్షరం

నెరెడ్ మెట్ డివిజన్ యాప్రాల్ ఎంప్లాయీస్ కాలనీ మెయిన్ రోడ్డు నుండి జూపల్లి హొమ్స్ వరకు బాక్స్ డ్రైన్ పనులకు ఆరు కోట్ల ఇరవై ఆరు లక్షల రూపాయల నిధులు ఎమ్మెల్యే చొరవతో మంజూరైన సంధర్భంగా త్వరలోనే నిర్మాణ పనులు చేపడతామని ఎమ్మెల్యేకు అధికారికంగా తెలియజేసిన ఎస్.ఎన్.డి.పి. ఏ.ఈ.ఈ వశిష్ఠ, డిప్యూటీ ఈ.ఈ సందీప్. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాధనంతో ప్రభుత్వం నిర్మిస్తున్న ప్రతి ప్రాజెక్టు యొక్క నాణ్యత ప్రమాణాలను అధికారులతో పాటు స్థానికులు కూడా పర్యవేక్షించినప్పుడే, ప్రజలకు ప్రయోజనం జరుగుతుందని, కట్టడాలు కూడా పకడ్బందీగా ఉంటాయని, బి.ఆర్.ఎస్.నాయకులు కార్యకర్తలు త్వరలో ప్రారంభం కానున్న ఈ ప్రాజెక్టు వద్ద ప్రతి రోజు పర్యవేశించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, శోభ గౌడ్, రమేష్ సాయి గౌడ్, శివ గౌడ్ తదితరులు ఉన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి అసెంబ్లీ సమావేశాలకు వెళ్లిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

గోదావరిఖని మార్చి 21 (ప్రజా అక్షరం ప్రతినిధి):-



రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, రామగుండం నియోజకవర్గ సమస్యలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, తదితర అంశాలపై ముఖ్య మంత్రితో చర్చించారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సింగరేణి కార్మికుల సమస్యలు, మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసులు, రామగుండం పారిశ్రామి కాభివృద్ధి, పట్టణ ప్రగతి, రోడ్లు, డ్రైనేజీ, గృహ నిర్మాణం, విద్య, ఆరోగ్య సేవల విస్తరణ వంటి ముఖ్య అంశాలను అసెంబ్లీలో ప్రస్తావించాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.ముఖ్యంగా సింగరేణి కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని,వారి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా చర్చించినట్లు తెలిపారు.రాష్ట్రంలోని ప్రజా సంక్షేమం,అభివృద్ధికి అసెంబ్లీలో చర్చలు జరపడం, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేయడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సంబంధిత మంత్రులు,చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి,ఎమ్మెల్యేలు తదితరులు ఉన్నారు.

## మూగ జీవాల కోసం నీటి తట్టెల పంపిణి చేసిన మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి మార్చి 21 ప్రజా అక్షరం న్యూస్

కార్పొరేటర్ శ్రవణ్ జి. హెచ్. ఎం. సి అధికారులతో కలిసి శివపురి కాలనీ లో సిమెంట్ నీటి తట్టెలను పంపిణి చెయ్యడం జరిగింది.మూగ జీవలైన కుక్కలు, ఆవులు తదితర జీవులకు ఎండా కాలం లో ఇబ్బంది కాకుండా హై లెవెల్ కమిటీ లో రెండేళ్ల క్రితం సిఫార్సులు చేశామని, అప్పటి నుండి ప్రతీ వేసవి లో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా శ్రవణ్ ప్రతీ ఒక్కరు మూగ జీవాలకు నీటిని అందించాలని పిలుపు నీచ్చారు.ఈ కార్యక్రమం లో జి. హెచ్. ఎం. సి వెటర్నరీ డాక్టర్ మారుతి,గౌతమ్, మూర్తి, వేణుగోపాల్ యాదవ్, నాని, రమేష్,బాబు రావు, శ్రీనాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## యాక్సిడెంట్లో గాయపడిన వారిని హాస్పిటల్ కి తరలింపు

గోదావరిఖని మార్చి 21 (ప్రజా అక్షరం ప్రతినిధి):-

శుక్రవారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో గోదావరిఖనికి వస్తున్న టూ వీలర్ వెహికల్ మరియు తోపుడు బండి అనుకోని అకాల వర్షం కారణంగా టు వీలర్ వెహికల్ తోపుడు బండికి యాక్సిడెంట్ అయ్యింది.అక్కడే పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న రామగుండం ట్రాఫిక్ సిఐ బి.రాజేశ్వరరావు గమనించి వెంటనే వారిని క్షత్రగాత్రులను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించడం జరిగింది .




## వడ్డేవాటలో డ్రైవర్స్ అసోసియేషన్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ..

దేవరకద్ర, మార్చి 21 (ప్రజా అక్షరం న్యూస్)

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని కొత్తకోట మండలం వడ్డేవాటలో గురువారం రాత్రి డ్రైవర్స్ అసోసియేషన్ భవన నిర్మాణానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అలాగే గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసే సీసీ రోడ్ల నిర్మాణ పనులు కూడా ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ప్రభుత్వ నిబంధనల పాటించాలి

తుర్కపల్లి మార్చి 21 ప్రజా అక్షరం న్యూస్

రాష్ట్ర ప్రభుత్వ నిబదల ప్రకారం వాహనదారులు రోడ్డు రవాణా ప్రమాద సూచికలను వాహనాలు నడిపే వాహనదారులు కచ్చితంగా నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరు పాటించాలని, ట్రాఫిక్ ఇస్పెక్టర్ ఎలగొండ కృష్ణ అన్నారు.శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ రాజు,సలీం నితిన్ నరేష్ శ్రీధర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఆది జాంబవ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక నూతన అధ్యక్షునిగా సండ్ల లింగయ్య

రామన్నపేట మార్చి 21

రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో ఆది జాంబవ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సంఘం అధ్యక్షులుగా సండ్ల లింగయ్య ఉపాధ్యక్షులుగా తలారి శేఖర్ ప్రధాన కార్యదర్శిగా నకిరేకంటి రవి కోశాధికారి కుర్మ వెంకటేష్ సహాయ కార్యదర్శులుగా చెన్ని స్వామి జినుక లింగయ్య సభ్యులు నకిరేకంటి మహేష్ . జినుక సాయిలు చేగురి ముత్యాలు . గూని రాజు సండ్ల గణేష్ . కాందాల కిషన్ ను కుల పెద్దలు మాజీ సంగం కమిటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా ఎన్నికైనటువంటి సండ్ల లింగయ్య . మాట్లాడుతూ ఆది జాంబావ యువజన సంఘం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని పెద్దల సమక్షంలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...



Printed, Published and owned by bhupathi; Srinivas , H.NO-1-111,village burugupally, Mandel Rajapet,District Yadhagiri Bhuvanagiri, Telangana-508105 Editor; BhupathiSrinivas, RNA Tel Tel 20684